టెక్స్‌మో మోటార్లు & పంపులు
Phone: 2347
Grams: Texmotor
TEXMO
టెక్స్‌మో ఇండస్ట్రీస్, పార్కు రోడ్, విజయవాడ-1.

# ఆంధ్రపత్రిక

"విశాఖ ఫ్లోర్ మిల్స్"
ప్రఖ్యాతి చెందిన "నాగవిజ్రింగ్" ఎల్లప్పుడు వాడండి
విశాఖ ఫ్లోర్ మిల్స్

Regd. No. M. 1118 FOUNDER: DESODHARAKA K. NAGESWARARAO సంపుటం 51 సంచిక 284

మంగళవారం 19-1-1965 ★★★ THE ANDHRA PATRIKA 6 పుటలు : 8 పైసలు

# భారతదేశం ప్రాంతీయ జలాలలో పెకింగ్ గస్తీ నౌకల సంచారం

## ముఖ్యంగా అండమాన్ నికోబార్‌ల సమీపంలో హద్దుల అతిక్రమణ

### వైస్ అడ్మిరల్ సోమన్ వెల్లడి: భారత నౌకాబలం అప్రమత్తంగా వున్నట్లు వివరణ

డార్జిలింగ్, జనవరి 18:

భారత ప్రాంతీయ జలాలను ముఖ్యంగా అండమాన్ నికోబార్ దీవుల ప్రాంతంలో తరచు అతిక్రమిస్తున్న చైనా తదితర విదేశీ గస్తీ బోట్ల కార్యకలాపాలను కనిపెట్టటం కోసం భారత నౌకాబలం, నిరంతరమూ ఎంతో అప్రమత్తంగాఉంటున్నదని భారత నౌకాబలాధిపతి వైస్ అడ్మిరల్ బి. ఎస్. సోమన్ తెలియజేశారు.

అలాంటి అతిక్రమణలు కొన్ని సందర్భాలలో బుద్ధిపూర్వకంగా జరిగినవికావని ఆయన తెలిపారు. ఒక్కొక్కసమయంలో చేపలుపట్టే పడవలు, నౌకాయానవ్యవస్థ పరిగాలేక, యీ జలాల్లోకి కొట్టుకొనిరావటం గూడా కద్దు అన్నారు.

భారత నౌకాబలానికి అలాంటి పరిస్థితిని వ్యవహరించగల సామర్థ్యం ఉన్నందువల్ల, వీటినిగురించి ఆందోళనచెందవలసిన అవసరం లేదని వైస్ అడ్మిరల్ సోమన్ హామీ ఇచ్చారు.

## రోడ్లకై నిర్బంధంగా ప్రైవేటు భూముల

### హైదరాబాద్ జిల్లా పంచాయతీ సమితి పాలకవర్గం ఆగ్రహం

హైదరాబాద్, జనవరి 18: రోడ్ల నిర్మాణానికై ప్రైవేట్ వ్యక్తులకు చెందిన భూములకు హైదరాబాద్ జిల్లా పరిషత్తు నిర్బంధంగా స్వాధీనపరచుచు కొంటున్నదని శాసనసభ స్వతంత్ర సభ్యుడు శ్రీ పంబేమోతరం రామచంద్రరావు ప్రకటించారు.

హైదరాబాద్ ప్రభుత్వం అనుసరిస్తున్న ఈ విధానం రాజ్యాంగంలో 31 వ సూత్రానికి భూముల సేకరణ చట్టం 4(1) నిబంధనకు విరుద్ధమని ఆయన అన్నారు.

## చర్చిల్ ప్రశాంత నిద్ర

లండన్, జనవరి 18: సర్ విన్‌స్టన్ చర్చిల్ నేట తెల్లవారుజామున ప్రశాంతంగా నిద్రపోతున్నట్లు ఆయన కుమార్తె వారా కిప్పారు.

## వెదురు గుజ్జు మిల్లులు

### కాగితం పరిశ్రమ అవసరాలు తీర్చడానికి ఢిల్లీ ఆలోచన

న్యూఢిల్లీ, జనవరి 18: చతుర్థ ప్రణాళికలో ప్రభుత్వ స్వామిక రంగంలో రెండు వెదురుగుజ్జు మిల్లులలో నెలకొల్పే విషయమై ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు సహాయ, టెక్నికల్ అభివృద్ధి శాఖలో మంత్రి శ్రీ కె. రఘురామయ్య నేడిక్కడ కాగితం, గుజ్జు, అనుబంధ పరిశ్రమల అభివృద్ధి మండలి సమావేశంలో ప్రసంగిస్తూ వెల్లడించారు.

ఒక్కొక్క మిల్లులో ఏడాదికి లక్షటన్నుల గుజ్జు ఉత్పత్తికాగలదు. కాగితం పరిశ్రమకు గుజ్జు అవసరాల ఈవిధంగా చాలావరకు తీరిపోగలరని ఆయన అన్నారు.

గుజ్జుకాగితం పరిశ్రమకు అవసరమైన యంత్రాంగం ఉత్పత్తిచేయడానికి అమెరికా సంస్థ సహకారంతో భారత్‌లో నాల్గవ యూనిట్ త్వరలో నెలకొల్పబడగలదని కూడా ఆయన తెలియజేశారు.

చతుర్థ ప్రణాళికలో 12 లక్షల టన్నుల కాగితం, అట్టల ఉత్పత్తిలక్ష్యం అవసరాలను తీర్చేటటువంటిదేనన్నారు.




## కరాచీ అల్లర్ల అసలు రహస్యం

### రెండు రోజులు సాగిన ఘోరమైన అరాచకంపై ప్రతిపక్షాల వివరణ

కరాచీ, జనవరి 18:

ఈ నెల తొలి రోజుల్లో కరాచీలో జరిగిన అల్లర్లలో 50 మందిపై జనం మరణించారని, 200 మందికిపైగా క్షతగాత్రులైనారని సమితి పక్షంవారు అంటున్నారు.

ఇవ్వట ప్రతిపక్షాల నాయకులు దాదాపు 26 మంది సమావేశమైనారు. ఆ సమావేశం నిన్నటితో ముగిసింది. వారు సకల ప్రకటనచేస్తూ, పాయుధులైన రౌడీలు సాగించిన దుర్మార్గాలవల్ల ప్రాణనష్టం అధికం జరిగిందని అన్నారు.

ఈ అల్లర్లు, ఈ దౌర్జన్యాలు ఏదో అనుకోకుండా జరిగినవి కావని, ఇటీవలజరిగిన అధ్యక్ష ఎన్నికలలో మిస్ జిన్నాను బలపరచినందుకుగాను కరాచీ ప్రజలకు బుద్ధిచెప్పడం కోసం చేయబడిన పథకంలో భాగాలని కూడా నాయకులు తమప్రకటనలో పేర్కొన్నారు.

ఈ ప్రకటనలో ఇంకా ఇలా వున్నదిః అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ విజయోత్సవాలు హత్యలతో, గృహదహనాలతో బలాదపహరణలతో, అల్లర్లతో కొనసాగాయి. ఈఎన్నికలకుముందు ఆయుధాలను కైబర్‌పాస్సులో నిల్వలువిడిగా గారీ చేయబడినాయి. ఆయుధాలను రావల్పిండి జనవరి 2,4 తేదీలలో జరిగిన అల్లర్లలో ఉపయోగించారు. కరాచీచరిత్రలో శాంతిభద్రతలకు సంబంధించి ఇంతఃపూర్వాల ఎన్నడూ తటస్థపడని విపరీతపరిస్థితిని సృష్టించారు.

"విజయోత్సవాలలో ఊరేగినవారు నగరంలో యథేచ్ఛావిహారంచేశారు. వారికి ఎక్కడా అడ్డు వున్నట్లు కన్పించలేదు. రైవుళ్లు, రివాల్వర్లు పుచ్చుకొని, వాటిని కుళిపిస్తూ వారు నగరంలో సంచరించినట్లు తెలుస్తున్నది. అంతేగాక మధ్యమధ్యే గలిలోకి కాల్పులు సాగించినట్లు గూడా పేర్కొనబడుతున్నది. వారిని అదుపులోపెట్టిన నాథుడు లేడు. ఈ అరాచకప్రదర్శనను కాదన్నవాడు కన్పించలేదు.

"ఈ అల్లర్లనుగూర్చి న్యాయ విచారణ జరపించాలని ప్రతిపక్షాలు, పత్రికలు కూడా కోరాయి కాని ఇంతవరకు ఆ కోరిక మన్నించబడలేదు. ఇందుకు బదులు ఉద్యోగులతో ఒకసంఘం నియమించబడింది. ఈ సంఘం ఏర్పాటుచేయబడిన పద్ధతి ఎవరికీ నచ్చలేదు. ఈ వ్యవహారాన్ని మసిపూసి మారేడుకాయచేయాలని ప్రభుత్వం అభిమన్యస్సట్లు అంతా భావిస్తున్నారు.

ఇప్పుడు ప్రతిపక్షనాయకుల సమావేశం తన అధికార విచారణసంఘాన్ని రద్దుచేయవలసిందనికోరింది. సుప్రీంకోర్టు న్యాయమూర్తులతోనో, హైకోర్టు న్యాయమూర్తులతోనో న్యాయవిచారణసంఘాన్ని వేయాలని కూడా వీరు కోరారు.

## మలేసియాలో హిందువులు

### సింగపూర్ ప్రధాని హామీ

సింగపూర్, జనవరి 18: మలేసియాలో నివసిస్తున్న హిందువుల ఆయుధాలను, పంచదాయాలను గౌతనించడం జరుగుతుందని సింగపూర్ ప్రధాని శ్రీలీయా హామీ ఇచ్చారు.

## జాతీయవ్యవసాయప్రదర్శనలో గుజరాత్ శాల భస్మీపటలం

### రు 10 లక్షల ఆస్తి నష్టమైనట్లు అంచనా

అహమ్మదాబాద్, జనవరి 18: ఇక్కడికి అరుమైళ్లదూరంలో ఉన్న హస్సాన్ గ్రామం వద్ద ఏర్పాటుచేయబడిన జాతీయ వ్యవసాయ ప్రదర్శనలోని గుజరాత్ పన్నుప్రదర్శనశాల యీనాటి భస్మీపటలమైపోయింది.

రాత్రి 12 గంటలప్రాంతంలో యీ అగ్నిప్రమాదం సంభవించినట్లు తెలుస్తున్నది. ఆరు అగ్నిమాపకదళాలు రెండుగంటలపేపు పలమతమైన తరువాత మంటలు అదుపులోకి వచ్చాయి. నిప్పును పూర్తిగా ఆర్పివేయటం కోసం, అగ్నిమాపకదళానికి చెందిన అనేకమంది పనివారు, యీ ఉదయంవరకు గూడా పని చేస్తూనే ఉన్నారు.

గుజరాత్‌శాల సమీపంలోని ఒక బసగూడా మంటల్లో ఆహుతి అయింది.

భారత్ కృషక్ సమాజ్‌చే ఏర్పాటుచేయబడి క్రిందటి శుక్రవారంనాడు ప్రారంభోత్సవము జరుపబడిన యీ ప్రదర్శనలో గుజరాత్ శాల మిగతా అన్నిటికంటె భారీ ఎత్తున నిర్మించబడ్డది.

ఈ అగ్ని ప్రమాదంలో ప్రాణనష్టమేమీ జరుగలేదు. శాలలోని ఆవులు, గేదెలు గూడా రక్షించబడ్డాయి.

ఈ అగ్నిప్రమాదం మూలంగా సుమారు 10 లక్షల విలువగల ఆస్తి నష్టమైనట్లు అంచనావేయబడ్డది.

ఈ ప్రదర్శనలో పాల్గొంటున్న పశ్చిమ జర్మనీ, ఇజ్రేల్, కుబోటా (జపాన్) దేశాల శాలలలోనూ తక్కిన యితరశాలలలో ఏవీ నష్టపడలేదు. గుజరాత్‌శాల వరనచే ఉన్న మహారాష్ట్ర శాలగూడా చెక్కుచెదరలేదు.

## పాలులేని కాఫీ టీ సప్లయి

హైదరాబాదు, జనవరి 18: నగరవాసులకు నేడు కాఫీ, టీ, చాలా చౌకగా లభించాయి. కప్పు 10 పైసలు మాత్రమే. ఇయితే ఇది పాలులేని వల్లని కాఫీ అండ్ టీ సుమీ! దీనికి కారణం వున్నది. పాలు అమ్మేవారు లీటరు 1.25 పైసలు కావాలని కోరారు. కాని హోటళ్లు, రెస్టారెంట్లు ఇందుకు నిరాకరించాయి.

## ధరల అదుపుకు నాలుగు లక్షల టన్నుల బియ్యం నిల్వ

### మద్రాస్ శాసనసమండలి సమష్టి సమావేశంలో గవర్నరు ప్రసంగం

మద్రాస్, జనవరి 18:

సరసమైన ధరలకు సప్లయిలను సక్రమంగా వుంచే నిమిత్తము ప్రభుత్వము నాలుగు లక్షల టన్నుల బియ్యాన్ని నిల్వ చేయదలచిందనీ, ఇందు నిమిత్తము 2 నుంచి 2½ టన్నుల వరకు కావేరీ డెల్టాలోని తంజావూరు, తిరుచిరాపల్లి, దక్షిణ ఆర్కాటులనుండి సేకరించవలసి వుంటుందనీ ఇవాళ ఉదయం శాసనసమండలి సమష్టి సమావేశంలో ఉపన్యసిస్తూ మద్రాస్ తాత్కాలిక గవర్నరు శ్రీ పి. చంద్రారెడ్డి చెప్పారు.

నిల్వకయానికి వచ్చే సరుకులో ఇది మూడవ వంతుకంటే తక్కువ అయినందున ఈ చర్య పూర్తిగా ప్రవేటు వ్యాపారాన్ని తొలగించుటకు ఉద్దేశించ బడలేదని వ్యాపారాన్ని కట్టుదిట్టముగా క్రమపద్ధతిలో సాగించేందుకు అవసరమైన అధికారాన్ని సాధించడమే ప్రభుత్వ లక్ష్యమని గవర్నర్ అన్నారు.

సచివాలయం సిబ్బందారము వద్ద గవర్నర్ శాసన పరిషత్ అధ్యక్షుడు, శాసనసభ సభాపతి స్వాగతముచెప్పి వారి నివేదికవరకు తోడ్కొని వచ్చారు. ఉపన్యాసమును చదువుటకు పదిహేను నిమిషాలు పట్టింది.

తుపాన్ ఉప్పెనవలన రామేశ్వరం దీవికి, ధనుష్కోటి పట్టణానికి సంభవించిన విపరీత నష్టమును వివరించి గవర్నర్ ఇంకా ఇలా చెప్పారు.

"రాకపోకల సౌకర్యాలు తెగిపోయినా దీవిలో చిక్కు పడిపోయినవారికి సహాయం చేయడానికి ప్రభుత్వము శాయశక్తులా కృషిచేసింది. బాధితులకు సహాయంచేసే నిమిత్తము ప్రభుత్వము రు 150 లక్షల ఖర్చుఅయ్యే స్వల్పకాల పథకము, దీర్ఘకాల పథకములను తయారుజేసే దీక్షగా అమలు జరుపుతోంది. సహాయ అవసరాన్ని కేంద్ర ప్రభుత్వముగూడా గుర్తించింది. గనుక వారి నుండి తగినంత సహాయం లభించవచ్చని ఆశించనచ్చును. జాతీయ సమైక్యతకు ప్రతీకమైన రామేశ్వరం దేవాలయం భద్రంగా వున్నందుకు దేశంలోని ప్రజలంతా సంతోషిస్తున్నారు. అందువలన రామేశ్వరం దీవిలో రాకపోకల సంబంధాలను పునరుద్ధరించడము అత్యంత అవసరం. పాంబన్ రైల్వేవంతెన పునర్నిర్మాణమునకు రైల్వేలు చర్యతీసుకుంటున్నాయి. అంతవరకు రాష్ట్ర ప్రభుత్వము ఫెర్రీసర్వీసునుఏర్పాటు చేశారు. దీర్ఘకాల ప్రణాళికక్రింద రామేశ్వరం దేవాలయానికి రక్షణ సేతుతీర్థమునకు దారి ఏర్పాటుచేసే విషయమై రాష్ట్రప్రభుత్వము కేంద్రముతో సంప్రదించి అవసరమైన చర్యలు తీసుకోగలరు. సేతుసముద్రము కాలవ ప్రాజక్టు విషయంలో రాష్ట్రప్రభుత్వ ప్రారంభ చర్యలకు ఉపక్రమించింది.

ఈ సంవత్సరము మొత్తముమీద పంటలు బాగానే ఉన్నాయి. దీని ప్రభావము అధిక సరఫరాలు, ధరలపై వుండవచ్చు. మామూలుగానే ఈ రాష్ట్రం బొటాబొటిగా మిగులు రాష్ట్రం. రాష్ట్రం వెలుపల ధరలు ఎక్కువగా వుండి ఎగుమతులు ఎక్కువైనందునను, ధరల కంట్రోలు ఫలితముగా మామూలు వ్యాపారం నిలిచిపోయినందుననూ ఇప్పుడు రాష్ట్రంలోను, ఇతర పట్టణ ప్రాంతాల్లోను చిక్కు పరిస్థితి ఏర్పడింది. అప్పుడు ప్రభుత్వము రంగములోకిదిగి సేకరించి కార్డుల పద్ధతిపై వంపిణీ చేయించవలసివచ్చింది. ఇందువలన పరిస్థితి కొంత మెరుగైంది.

ప్రభుత్వము మిల్లర్లనుండి లేదా రైతులనుండి నేరుగా కొనుగోలుద్వారా

(2 వ పేజీ చూడుడు)

## ఆంధ్ర క్రికెట్ జట్టుపై మైసూర్ గెలుపు

బెంగుళూరు, జనవరి 18: నేడిక్కడ దక్షిణ మండలం రంజీట్రాఫీ క్రికెట్ పోటీ నేటి (మూడవ)రోజున మైసూర్ ఆంధ్రను 233 పరుగుల తేడాతో ఓడించింది.

మైసూర్ రెండవ ఇన్నింగ్స్‌లో భావన్న 106 పరుగులకు ఐదు వికెట్లు నష్టపరిచారు.

స్కోరు: మైసూర్—ఎనిమిది వికెట్లకు డిక్లేర్ చెయ్యగా 183.

ఆంధ్ర: 116, 80.

[ఢిల్లీ నందనవనోత్సవానికి విచ్చేసిన ప్రతినిధులకు ఎర్రకోటలో జనవరి 13 వ తేదీన సన్మానం జరిగింది. రాజకుమార్, యూకోస్లేవియా (జపాన్)లతోపాటు మరికొందరు ప్రతినిధులను మీరు చూడవచ్చు.]

అత్యున్నత ఆదర్శాలచే ప్రేరేపించబడి, స్వదేశీ పొగాకు పరిశ్రమావకాశములచే ఆకర్షింపబడి, స్వాతంత్ర్యోద్యమములో ప్రఖ్యాతి గాంచిన కీర్తిశేషులు సేట్ సర్సీమోంజీ—1930 లో గోల్డెన్ టొబాకో కంపెనీని స్థాపించారు. ఈ మార్గదర్శి మార్గమునందన్ని ఆటంకములే. అయినప్పటికీ కష్టనష్టాలను లెఖ్ఖచేయక చెమటోడ్చి పాటుపడి మన విజయాన్ని సాధించారు.



విచక్షణతోకూడిన వివేకం, నిశితమైన సూక్ష్మబుద్ధి నిస్సందేహంగా ఆయన అభివృద్ధికి సహకరించాయి. సంపూర్ణ పరాజయాలతో నిండియున్న స్వదేశీ సిగరెట్ పరిశ్రమా చరిత్రలో ఈనాడు గోల్డెన్ టొబాకో కంపెనీ అంధకారంలో ఆశాజ్యోతిగా వెల్గుతూ, ఈ సాహసోపేత, మార్గదర్శి, మేధావియొక్క జ్ఞాపకీర్తికి స్థిరమైన స్మారక చిహ్నమై యున్నది.

గోల్డెన్ టొబాకో కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్ వారి కార్యాలయములు కర్మాగారమున్ను 1944 జనవరి 19వ తేదీన విగతజీవులైనట్టి ఈ స్థావరమని గౌరవ చిహ్నంగా ఈ రోజున మూయబడివుండును.

గోల్డెన్ టొబాకో కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్, బొంబాయి-56
భారతదేశమందు ఇట్టి పరిశ్రమల్లో పెద్ద స్వదేశీయ సంస్థ

## వైద్య గ్రంథములు

నూతన మెడికల్ బైబిల్
డాక్టర్ రాజారావు రచించిన
తెలుగు అనువాదాలు

1. అర్థోపతి ఫామ్లస్ గైడ్ రు. 6-00
2. అర్థోపతి మెడికల్ మిరర్ రు. 6-00
3. అర్థోపతి బ్యూటీలెట్స్ - కాస్మెటిక్స్ & టాయిలెట్స్ గైడ్ రు. 6-00

—పోస్టేజి అదనం. 4 అడ్వాన్స్ పంపేది—
కాళహస్తి తమ్మారావు & సన్స్,
బుక్ పబ్లిషర్స్, రాజమండ్రి.


## ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్

ఈ క్రింద వివరించిన ఉద్యోగములకు నిర్ణీతమైన అర్హతలుగల భారతీయులనుండి దరఖాస్తులు కోరబడుచున్నవి.

I. అసిస్టెంట్ అకౌంటెంటు: ఖాళీల సంఖ్య: ఒకటి: జీతం స్కేలు: రు. 177.50 – 9.50 – 187–7 – 215–8–223– 10.50 –233.50– 8–257.50.

అర్హతలు, అనుభవము: (ఎ) గుర్తింపబడిన యూనివర్శిటీనుండి కామర్సు డిగ్రీ (బి) ఇన్‌కంటాక్సు చట్టము, దానిని అనుసరించే విధానము తెలిసివుండవలెను. (సి) కాస్ట్ అకౌంట్ బాడీస్ ఇన్‌కమ్‌టాక్సు లెఖలు తయారు చేసి, దాఖలుచేయుటలో అనుభవం. (డి) వయస్సు: తేది 1–7–1965 నాటికి 35 సం॥లకు మించియుండరాదు.

II. స్టెనోగ్రాఫర్: ఖాళీల సంఖ్య ఆరు. జీతము స్కేలు: రు. 105–5–125–7.50–132.50–5–147.50–ఇబి– 8–171.50–10.50–182–8–230–12.50/2–242.50 –10/2–252.50.

అర్హతలు, అనుభవము: (ఎ) హైయ్యర్ సెకండరీ సర్టిఫికేటు లేక దానికి సమానము. కాలేజి కోర్సుకు అర్హతతో పరీక్ష అయివుండవలెను. (బి) ఆంధ్రప్రదేశ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ డిపార్టుమెంటువారిచే జారీచేయబడిన షార్టుహాండ్ లోయర్ గ్రేడ్ డిప్లొమా, మరియు టైప్‌రైటింగ్ హైయ్యర్ గ్రేడ్ డిప్లొమా పొంది వుండవలెను. (సి) వయస్సు: 1–7–65 తేదినాటికి 18 నుండి 25 సం॥లు. గుర్తింపబడిన యూనివర్శిటీ డిగ్రీగాని లేక గవర్నమెంటు ఆఫీసులందు, లేక గొప్ప వ్యాపార సంస్థలందుగల లోగడ అనుభవముగల వారికి ప్రాధాన్యత చూపబడును.

III. జూనియర్ గుమాస్తాలు: ఖాళీల సంఖ్య–ముప్పది. జీతము స్కేలు: రు. 80–3 – 110– ఇబి –4–122 – 6.50–128.50–4–132.50–5–157.50.

అర్హతలు, అనుభవము: (ఎ) హయ్యర్ సెకండరీ సర్టిఫికేటు లేక దానికి సమానమైన పరీక్ష–కాలేజి కోర్సుకు అర్హతతో పొందియుండవలెను. (బి) వయస్సు: తేది 1–7–65 తేదినాటికి 18 నుండి 25 సం॥లు. గుర్తింపబడిన యూనివర్శిటీనుండి డిగ్రీ పొందియున్నవారికి, లేక హైయ్యర్‌రైటింగ్ లోయర్ గ్రేడ్ డిప్లొమా పొందియున్నవారికి లేక గవర్నమెంటు ఆఫీసులోగాని లేక గొప్ప వ్యాపార సంస్థలోగాని 2 యేండ్లకు తక్కువగాని అనుభవము గలిగియున్నవారికి ప్రాధాన్యత చూపబడును.

పై ఉద్యోగముల కన్నింటికి ప్రొబేషన్ కాలము ఒక యేడది. ఈ ఉద్యోగము అన్నింటికి జీతములతోపాటు కరువుభత్యము, అప్పటి కప్పుడు అమలులో వుండు రూల్సుప్రకారము చెల్లించబడును. మరియు, అప్పటికప్పుడు అమలునకు వచ్చు నిబంధనల ననుసరించి, హైదరాబాద్ సిటీ, వరంగల్లు, విజయవాడలయందు ఇంటిఅద్దె అలవెన్సులు, సిటీ కాంపెన్సేటరీ అలవెన్సులు కూడా యివ్వబడును. షెడ్యూల్డు కులములు/తెగల మరియు (II మరియు III పనులకు మాత్రము) తెలంగాణా నివాసులకు వయోపరిమితిలో 5 యేండ్లు సడలింపు చూపబడును. అభ్యర్థులు ఆంధ్రప్రదేశ్‌లోని యేభాగమునందైనను ఉద్యోగములో నియమింపబడవచ్చును. ఈ కార్పొరేషన్ యందలి సర్వీసుకు పెన్షన్ లేదు. ఉద్యోగులు కాంట్రిబ్యూటరీ ప్రావిడెంటుఫండులాభమును, మరియు సరణము – మరియు – రిక్రెయిటుమెంటు గ్రాచ్యుటీని అన్నప్పటికప్పుడు అమలు సందుండగల నిబంధనలప్రకారము, పొందగలరు.

సాధారణ కాగితముమీద దరఖాస్తులను "డైరెక్టర్ ఆఫ్ పర్సనల్, ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్, ముషీరాబాద్, హైదరాబాద్–20" వారికి, పేరు (విడి అక్షరములలో), పుట్టిన తేదీ, విద్యార్హత కులము/తెగకు చెందినవారా? లేదా తెలంగాణావాసులా/కాదా, లభ్యతల వివరం–పరీక్షలు పొంది . తరతి మార్కులు, లోగడగల అనుభవము (ఉద్యోగ సంస్థల పేర్లు, నిర్వహించిన ఉద్యోగము, గడువు వగైరా, సర్టిఫికేటు వివరాలు) తెలియపరుస్తూ, "ది ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్, ముషీరాబాద్, హైదరాబాద్–20"కు పోయింటుకు ద్వారా చెయబడిన యిండియన్ పోస్టు లుక్కర్లు రు 1/– విలువ గలవి (తిరిగి పంపరాదు), జతపరచి పంపవలెను.

దరఖాస్తులు అందుకొనుటకు ఆఖరు తేది 6, ఫిబ్రవరి 1965.

ప్రభుత్వ శాఖలలోని పనియువారున్నూ, లేక ప్రభుత్వముచే నిర్వహింపబడు లేక ప్రభుత్వపరమగు చెందిన సంస్థలలో పనిచేయువారున్నూ, లేదు దరఖాస్తులను తమ అధికారుల ద్వారా సంపవలయును.

ప్రథమ తనిఖీలోనే ఎన్నిక కాబడిన అభ్యర్థులు ఇంటర్వ్యూకు మరియు వ్రాత పరీక్షకు హైదరాబాద్‌కు తమ స్వంత ఖర్చులతో రావలసివుండును. దరఖాస్తు వార్తలతోపాటు ఉత్తరప్రత్యుత్తరములు జరుపబడవు. పూర్తి వివరములు లేనిదరఖాస్తులు నిరాకరించబడును.

ఎటువంటి వాన్వాసింగు చేసినను అభ్యర్థులు అనర్హులగుదురు.

## మార్కెట్ ధరలు

### హైదరాబాదు

హైదరాబాద్, జనవరి 18: "శ్రీ. జయప్రకాశ్‌రాం అండ్ కంపెనీ" ఉస్మాన్‌గంజ్, హైదరాబాదు,

| | |
|---|---|
| 1. తెల్ల జొన్నలు | 100/105 |
| 2. పసుపు జొన్నలు | 68/72 |
| 3. పచ్చ జొన్నలు | 58/66 |
| 4. వరుపు | 148/168 |
| 5. కందులు | 111/118.75 |
| 6. ఎర్రకందులు: (చిన్నవి) | 102.75/104 |
| 7. పెసలు | 96,20/100 |
| 8. మినుములు | 65/74 |
| 9. లంకలు | |
| 10. శనగలు | 170 |
| 11. ఉలవలు | 53.50/54.12 |
| 12. తెల్ల నువ్వు | 62/64 |
| 13. మిర్చి | 150/225 |
| 14. చింతపండు | 85/110 |
| 15. ఉల్లిగడ్డ | 14/22·75 |
| 16. గోధుమలు | |
| 17. ఎర్రగోధుమలు | |
| 18. మక్కగోధుమలు | |
| 19. కుసుమలు | 90/92.00 |
| 20. నువ్వులు | 150/195 |
| 21. ఇలాతి పలుకు చిన్నది | 100/112 |
| 22. ఇలాతి నువ్వు: పెద్దది | 135/140 |
| 23. ఆముదాలు | 85/89 |
| 24. వరి, గింజలు | 50/60 |
| 25. మంచినూనె | |
| 26. పెద్ద కందినూనె | |
| 27. చిన్న కందినూనె | |
| 28. మిననూనె | |
| 29. పినరనూనె | |
| 30. శనగనూనె | |
| 31. నీరిశనగనూనె | 145/148 |
| 32. లంక నూనె | |
| 33. ధనియాలు | 180/210 |
| 34. ఇలాతికాయ | 94/100 |

### వెండి మార్కెట్

హైదరాబాద్, జనవరి 18: నమ:ప్రధాన రామవులుగారి చంద్రయ్య వెండి బంగారం వర్తకులు, సిద్ధియాంబర్ బజార్, హైదరాబాదు, పోస్ట్ నంబరు: 43080.

1. వెండి 1 కిలోగ్రాము రు. 265—00
2. వెండి 10 గ్రాములు రు. 2—70

## ఇంగ్లీషు పుస్తకములు

How to Speak & Write Correctly 240 పేజీలు రు. 2—50. 300 Model Letter Writer & Business Correspondence Rs. 2–50. పోస్టేజి అదనం. A. S. MONEY & CO.,(A.P.), 24, Veerasami Pillai St, Madras-1

## ప్రకృతి వైద్య విజ్ఞాన గ్రంథములు

(1) దీర్ఘరోగ చికిత్సాసారము రూ. 5/– (2) తరుణ వ్యాధులు: ప్రకృతి వైద్యము రు. 5/– (3) ఆయుశ్శక్తి రు. 2–50. (4) ప్రకృతి వైద్య విజ్ఞానము రు. 1/– (5) క్షయరోగము రు. 1/– పోస్టేజి రు. 2/– పి. నరసింహారావు: ప్రకృతి వైద్యశాల, వేటపాలెం, P.O., గుంటూరు జిల్లా. (A.P.)

## ఆంధ్రా యూనివర్శిటీ, వాల్తేరు.

### రెండవ నోటీసు

No. AA2/7095/64 తేది 9-1-65

మేథమేటికల్ ఫిజిక్స్ డిపార్టుమెంటు వారు ఉపయోగించుకొనుచున్న డబ్ల్యు/డి షెడ్ మరామత్తు చేయువనులకై సీలువేయబడిన రెండవ రిజిస్ట్రీరు, ఆంధ్రా యూనివర్శిటీ, వాల్తేరు వారిచే 30–1–65 తేది సా॥ 4 గంటల వరకు కోరబడుచున్నవి.

షెడ్యూళ్ళు మరియు స్పెసిఫికేషనులకు, వాని ఖరీదుకై రు. 2 వెళ్లిన్నూ రిజిస్ట్రీరు వారికి దరఖాస్తుచేసి పొందవచ్చును.

ఎ. ఎస్. సీతారామయ్య.
అసిస్టెంటు రిజిస్ట్రీరు. (అకౌంట్సు)
యూనివర్శిటీ ఆఫీసు, వాల్తేరు.


SC4
ది షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్
రిజిస్టర్డ్ ఆఫీసు: స్టీల్ క్రిట్ హవుస్, 4 వ ఫ్లోర్, దిన్‌షావానా రోడ్, బొంబాయి-1.
మద్రాసు / పోర్టు బ్లయర్
m. v. "యరవా"
పైనాక పోర్టు బ్లయర్‌కు 20–1–1965 తేదీన బయలుదేరును. నౌకలోఎక్కు ఏర్పాట్లు జే. డి. 5 నందు సా॥ 5 గం॥లకు ప్రారంభమగును. సా॥ 7 గంటలకు నౌక రేవువదలును. పోర్టు బ్లయర్‌కు సరకులు ఎక్కించుకొనును. ఇతర వివరములకు ఏజెంట్లతో సంప్రదించండి:
ఏజంట్లు:
కే.సి.వి. షేక్ మహమ్మద్ రౌథర్ & కో
41, లింగిచెట్టి వీధి, మద్రాసు–1.
ఫోన్: 22761 తంతి: "SHIPINDIA"



ఆంధ్రపత్రిక
విశ్వాసము ఉగాదిసంచిక
ఆంధ్రపత్రిక విశ్వాసము సంవత్సరాది సంచిక ఉగాదినాటికిరాగలదు. కాబట్టి సాధ్యమైనంతత్వరలో తమ రచనలను పంపవలసినదిగా రచయితలను, చిత్రములను పంపవలసినదిగా చిత్రకారులను కోరుచున్నాము.
—సంపాదకుడు.




మూడవ ప్రపంచ చలనచిత్రోత్సవానికి వచ్చిన ప్రతినిధుల గౌరవార్థం ఢిల్లీ నగర పాలకసంఘం వారి ఆత్మకమైన ఎట్ హోంలో ఈ నెల 13 న విందు చేసింది. మేయరు బాబాబచిత్‌సింగ్ స్వాగత మిచ్చారు. కూర్చున్నవారు (కుడినుంచి) సత్యజిత్‌రాయ్, సమారా అహమద్ (యు. ఎ. ఆర్.) హెచ్. కె. ఎల్. భగత్, ఎల్. ఎ. మర్సినా (రష్యా) రాజకపూర్, యోకోహ్యుజియామా (జపాన్.)

## కాలేజీలో తెలుగులో విద్యాబోధన విఫలం

### విరమణకు నిర్ణయం

హైదరాబాదు, జనవరి 18: స్థానిక ఆర్. బి. వి. ఆర్. ఆర్. మహిళా కళాశాలలో తెలుగులో విద్యాబోధనకు జరిగిన ప్రయోగం విఫలమైనది. విద్యార్థినులు ఎవ్వరూ ముందుకు రాకపోవడంవల్ల ఈప్రయోగం విరమించబడింది.

ఈ విషయాన్ని ఉస్మానియా విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ డా॥ పి. వి. రెడ్డిగారు నిన్న జరిగిన స్నాతకోత్సవం సందర్భంలో నమర్పించిన వివేదికలో వెల్లడిచేశారు. హిందీకాలేజీ, ఉర్దూకాలేజీలలో బోధనాభాషగా హిందీ – ఉర్దూలు కొనసాగుతూనే వున్నాయని, ఈ కాలేజీలలో మొదటదానిలో 85 మంది, రెండవదానిలో 48 మంది పరీక్షలో ఉత్తీర్ణులయ్యారని ఆయన చెప్పారు.

విశ్వవిద్యాలయంలో విద్యార్థుల సంఖ్యని తగ్గించేయడంకొరకు ప్రభుత్వం రాజధానిలో కొత్త కళాశాలను ప్రారంభించడం అవసరమని కూడా ఆయన నిజ్ఞప్తిచేశారు. అట్లాచేస్తే విశ్వవిద్యాలయం పోస్టుగ్రాడ్యుయేట్ కోర్సులపై కేంద్రీకరించి నవిచేయడానికి వీలు కలుగుతుందన్నారు.

విశ్వవిద్యాలయంలో ఎం. బి. ఎ., ప్రజాపాలన సహకార నిషయాలలో డిప్లొమా కోర్సులు కొత్తగా ప్రవేశపెట్టబడినట్లు ఆయన పేర్కొన్నారు. చెన్నపట్టణంలో ఎం. ఎస్ డిగ్రీని, రసాయనాలు, మందులలో కూడ ఎం. ఎ. డిగ్రీని, ఫార్మసీలో బి. ఎ. డిగ్రీని ప్రవేశపెట్టడానికి నిర్ణయం జరిగిందన్నారు.

రంగారెడ్డిజిల్లా పరిధిలోపల 48 అంగుళాల పెలిస్కోపును స్థాపించడం జరుగుతుందని చెప్పారు. నాల్గవప్రణాళికలో విశ్వవిద్యాలయంలో విద్యాభివృద్ధికిగాను 470 లక్షలు ఖర్చుకాగల ప్రతిపాదనలను విశ్వవిద్యాలయాల గ్రాంటుల సంఘానికి సమర్పించామన్నారు.

## శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య పర్యటన

హైదరాబాద్, జనవరి 18: రాష్ట్రశాసన మండలి అధ్యక్షులు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య ఈ నెల 19 వ తేదీసాయంత్రం బయలుదేరి రైలులో నిడదవోలు వెడతారు. 20 వ తేదీ ఉదయం కారులో పాలకొల్లునెళ్లి శ్రీ బొల్లా వెంకటసుబ్బారావు సన్మానసభకు ప్రారంభోత్సవం చేస్తారు. అక్కడినుండి 21 వ తేదీ ఉదయం ఆంధ్రేదివెళ్లి, తిరిగి నిడదవోలుమీదుగా 22 ఉదయానికి హైదరాబాద్‌కు వస్తారు.

# క్రీడారంగం

## దక్షిణ మండలం టెన్నిస్ ఫైనలుకు ఉస్మానియారాక

**అణ్ణామలైనగర్, జనవరి 17: ఉస్మానియా మ దానును 3-2 మ్యాచీలలోను, కేరళ పూనాను 3-2 మ్యాచీలలోను ఓడించి దక్షిణమండల అంతర్విశ్వవిద్యాలయ టెన్నిస్ టూర్నమెంటు ఫైనలు చేరుకొన్నవి.**

నిన్నటికి ఉస్మానియా 2–1 మ్యాచీలలో అధిక్యత నహించివున్నది. పడు రివర్స్ సింగిల్స్‌లో ఉస్మానియా మద్రాసులు చెరి ఒక మ్యాచి గెలుచు కొనడంలో ఉస్మానియాకు మొత్తము 3–2 మ్యాచీలతో విజయం సిద్ధించింది.

శ్రీ ఎస్. ఎస్. మిశ్రా (ఉస్మానియా) శ్రీ దినేష్ కెషాను (మద్రాసు) 6–2, 6–1 గేములలో ఓడించగా, శ్రీ, ఎస్. శ్రీనివాసన్ (మద్రాసు) శ్రీ ఎస్. ఎస్. మిశ్రాపై (ఉస్మానియా) 7–5, 6–3 గేములలో గెలుపొందారు.

## జాతీయ టెన్నిస్ ఫైనల్సు ఫలితాలు

మ్యూనిక్, జనవరి 17: ఆస్ట్రేలియా (సముద్ర అంగాడు ముల్లిగన్ అన్యస్థతనల్ల జాతీయ లాన్ టెన్నిస్ ఫైనలుకు చేరకపోయినందున ఆర్. కృష్ణన్ ఆ టైటిల్‌ను సాధించినట్లు నిర్ణయించారు.

నిన్న సెమిఫైనలులో ముల్లిగన్, (ఫ్రేమ్ జట్‌లలను 6–8, 6–5, 5–7, 3–6 గేములతో ఓడించారు. 135 నిమిషాలసేపు ఈ పోటీ సాగింది.

డబుల్స్ ఫైనలులో కృష్ణన్, శాంగ్ నర్‌లు (బ్రెజిల్) ఆస్ట్రేలియనులు ముల్లిగన్, పెవిట్‌లపై 6–0, 6–3, 4–6, 6–3 గేములతో గెలుపొందారు. 75 నిమిషాలలో ఈ పోటీ పూర్తి అయింది.

డబుల్స్ మ్యాచీని తిలకించిన ప్రధాని శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి బహుమతులు అందజేశారు.

వెటరన్ డబుల్స్ ఫైనలులో రామారావు, రామారెడ్డిగారలు దత్త, త్యేందర్‌సింగ్‌లపై 4–6, 6–2, 6–4 మ్యాచీలతో గెలుపు సాధించారు.

## మద్రాసు-సింహళం క్రికెట్ మ్యాచి

మద్రాసు, జనవరి 17: మూడు రోజులపాటు యిచ్చట మద్రాసు, సింహళం జట్లకు జరిగిన క్రికెట్ మ్యాచి "డ్రా" అయినది.

స్కోరు మద్రాసు మొదటి ఇన్నింగ్స్: 267.
సింహళం: మొదటి ఇన్నింగ్స్–258.
మద్రాసు: రెండవ ఇన్నింగ్స్–చివరు ఎనిమిదు వికెట్లకు 'డిక్లేర్' చెయ్యగా 142.
సింహళం: రెండవ ఇన్నింగ్స్–రెండు వికెట్లకు 81.

## రాజధానిలో భారత టెన్నిస్ పోటీలు

హైదరాబాద్, జనవరి 17: ఆంధ్రప్రదేశ్ లాన్‌టెన్నిస్ అసోసియేషన్‌వారు హైదరాబాద్‌లో ప్రథమంగా అఖిలభారత హోర్డ్‌కోర్ట్ టెన్నిస్ పోటీలను ఫిబ్రవరి ఒకటవ తేదీనుంచి అరవతేది వరకు జరుపనున్నారు.

కృష్ణన్, మహర్జీ, అల్. ఎస్. పి. మిశ్రా, నరేష్‌కుమార్, శింగ్‌స్టర్ (బ్రిటన్) మొదలైనవారు పాల్గొంటారు. వైట్స్ మెడాస్ క్లబ్ టెన్నిస్ కోర్టులలో ఈ పోటీలు జరుగుతవి. ఎంట్రీలకు గడువు జనవరి 23 వ తేదీవరకు వుంది.

## మద్రాసులో తపాలాశాఖ క్రీడోత్సవం

మద్రాసు, జనవరి 17: 14 వ అఖిల భారత అంతి తపాలాశాఖ క్రీడోత్సవం, సాంస్కృతికోత్సవం ఫిబ్రవరి తొమ్మిదవ తేదీ నుంచి 12 వ తేదీవరకు రాజరత్నం స్టేడియమ్, నెహ్రూ స్టేడియమ్, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (గ్రౌండ్స్), బాలల థియేటర్‌లో జరుగుతవి.

## కేంద్ర కార్మికమంత్రి

హైదరాబాదు, జనవరి 18: కేంద్ర కార్మికమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య జనవరి 28 నుంచి రాష్ట్రంలో 9 రోజుల పాటు పర్యటిస్తారు.

శ్రీ సంజీవయ్య ఢిల్లీనుంచి 28 రాత్రికి రైలులో బెల్లంపల్లి వస్తారు. 29 న అక్కడ బొగ్గుగనుల కార్మికసహాయవిధి సమావేశంలో పాల్గొని 30 తేదీ ఉదయం హైదరాబాద్ వస్తారు. ఆ రాత్రి కర్నూలు వెళ్లి అక్కడ ఒకరోజు వుంటారు. ఒకటవతేదీ సంధ్యాలలోను 2 న గుంతకల్లులోను పర్యటిస్తారు. 5 న తిరిగివచ్చి ఆ సాయంత్రమే విమానంలో ఢిల్లీ వెడతారు.

## గుంతకల్ పట్టణం అభివృద్ధికి పథకం

హైదరాబాద్, జనవరి 18: పట్టణాభివృద్ధికి సమగ్రపథకాన్ని రూపొందించే నిమిత్తం గుంతకల్ మునిసిపాలిటీకి గడువు పర్చే మార్చినెల 31 వరకు రాష్ట్ర ప్రభుత్వం పొడిగించింది.

# ఆకాశవాణి

[తెలుగులో వార్తలు: ఉ॥ 7, మ॥ 1-50; సా॥ 7; ఆంగ్లంలో వార్తలు; ఉ॥ 8; మ॥ 1-30; సా॥ 6; రా॥ 9.]

బుధవారం, జనవరి 20

### హైదరాబాదు - ఎ
(405.4 మీటర్లు)

ఉ॥ 6–30 సుప్రభాతం 6–45 భక్తిరంజని 7–15 సంకీర్తనం 7–30 టి. జి. ఎస్. వీరరాఘవాచారి 7–45 కె. ఎస్. బేగ్: తుమ్రీ 8–15 లలిత సంగీతం: బి. సరోజిని 8–30 కల్పకం బాలమంత్రప్రాజనం.

మ॥ 11–45 ఉన్నతపాఠశాలలకు(ఉర్దూ) 12–15 బి ఎలె 12–30 (విజయవాడనుండి రిలే) 1–00 మహిళా సమాజం 1–30 చమన్‌లాల్: మెండోలిన్‌వదన్ 2–00 కన్నడ శ్రోతలకు 2–20 ఎల్. రాయన్న.

సా॥ 6–00 స్థానిక ప్రకటనలు 6–20 బి ఎలె 7–15 బి ఎలె 7–30 చిత్రకదంబం 8–00 (మద్రాస్‌నుండి రిలే) 8–30 కె. ఎస్. బేగ్, తుమ్రీ, దాద్రా, గజల్ 9–45 గజల్ (ఉర్దూనాటిక) 10–15 కె. ఎస్. బేగ్: తుమ్రీ 10–35 ప్రసారసమాప్తి.

### హైదరాబాదు - బి

### కడప
(265.5 మీటర్లు)

### విశాఖపట్నం
(322.6 మీటర్లు)

సా. 6–00 నుండి రా. 9–30 వరకు

(89.42 మీటర్లు)

ఉ॥ 6–30 ఎ ఎలె 7–45 ప్రసార సమాప్తి.

(60.12 మీటర్లు)

8–00 ఎ ఎలె 9–00 ప్రసార సమాప్తి.

(42.02 మీటర్లు)

మ॥ 11–45 వి. సరస్వతి: వీణ 12–30 ఎ ఎలె 1–30 గానలహరి 1–40 ఎ ఎలె 2–01 టి. జి. ఎస్. వీరరాఘవాచారి

(60.12 మీటర్లు)

సా॥ 6–00 ఎ ఎలె 6–20 గ్రామస్థుల కార్యక్రమం 7–30 ఎ ఎలె 8–30 వి. సరస్వతి: వీణ 8–55 ఎ ఎలె 9–15 చెప్పుకోతగ్గవార్తలు 9–30 ఎ ఎలె 9–45 కల్పకం బాలమంత్రప్రహ్మణ్యం 10–30 ఎ ఎలె 10–35 ప్రసార సమాప్తి.

### విజయవాడ
(357.1 మీటర్లు)

ఉ. 6–30 శుభోదయం 6–45 (హైదరాబాద్‌నుండి రిలే) 7–15 వాతురంగం 7–30 కె. రాజామణి 8–15 (హైదరాబాద్‌నుండి రిలే)

మ. 12–30 కార్మికుల కార్యక్రమము 1–00 (హైదరాబాద్‌నుండిరిలే) 1–30 లలిత సంగీతం: పి. బసవకుమారి.

సా. 6–00 స్థానిక ప్రకటనలు 6–20 గ్రామస్థుల కార్యక్రమము 7–30 నరసవివోదిని 7–45 వసంగం (హిందీ) 8–00 (మద్రాస్‌నుండి రిలే) 8–30 ఫిల్మ్ సంగీతం 8–45 వాద్యబృందం 9–45 లలితసంగీతం పి. బసవకుమారి 10–00 కె. రాజామణి 10–35 ప్రసార సమాప్తి.

### మద్రాస్–ఎ
(416.7 మీటర్లు)

ఉ॥ 6–45 మంగళగానము 6–50 నేటి కార్యక్రమ వివరణ 6–55 అర్థుల్‌వాక్కు 7–00 తుదిస్పీడుగంటే 7–15 త. వా. 7–30 మన్నార్‌గుడి పద్మిని అమ్మాళ్: గోటువాద్యం 8–00 మధురగీతం.

మ॥ 12–30 మాధ్యమిక పాఠశాలలకు 1–00 పెండ్లిలగం 1–30 గానమంజరి 1–40 హిం. వా. 1–50 గీతమంజరి 2–00 త. వా. 2–10 ఉన్నత పాఠశాలలకు

సా॥ 5–30 ఎస్. రంగనాయకి: వీణ 6–05 (పాంతీయ శెయిదిగల్ 6–15 శెయిది కురిప్పగల్ 6–20 (గ్రామస్థులకు (లమిలం) 7–15 త. వా. 7–30 శెయిది అరంగం 7–45 (తిరుచ్చినుండి రిలే) 8–00 సీతాలక్ష్మి నరసింహన్ 8–30 టి. వి. నమశ్శివాయం 9–00 సీతాలక్ష్మి నరసింహన్ 9–30 నడ్డూరు త్యాగరాజ సంగీత నాటిక 10–30 ప్రసారసమాప్తి.

### మద్రాస్–బి
(211.3, 60,98 మీటర్లు)

మ॥ 6–45 ఎ ఎలె 7–15 వాద్యగోష్ఠి 7–30 ఎ ఎలె.

(211.3 41.90 మీటర్లు)

మ॥ 12–00 కార్మికుల కార్యక్రమం 12–30 ఎ ఎలె 1–00 కదంబం 1–40 గీతమంజరి 2–00 మధురగీతం 2–10 ఎ ఎలె.

(211.3, 60.98 మీటర్లు)

సా॥ 5–30 పాశ్చాత్య సంగీతం 6–05 ఎ ఎలె 6–35 ఎస్. రంగనాయకి: వీణ 7–15 చిత్రగానం 7–30 తురయూర్ రాజగోపాలశర్మ 7–45 (బతుకుతెరువు: బేరమాడుట ప్రసంగం 8–00 కనబడుట లేదు: నాటిక 8–30 ఎ ఎలె 9–45 పాశ్చాత్యసంగీతం 10–35 ప్రసారసమాప్తి.

# మద్రాసు వార్తలు

## రైతులకు పరపతి: సహకార బ్యాంకుల కర్తవ్యం

మదరాసు, జనవరి 18: వ్యవసాయ పరపతి సదుపాయాలను మరింత విస్తృతంగా ఏర్పాటు చేయటానికి కేంద్ర సహకారబ్యాంకులు పూనిక వహించాలని మదరాసు ముఖ్యమంత్రి శ్రీ ఎం. భక్తవత్సలం విజ్ఞప్తిచేశారు.

వ్యవసాయ సహకార సంఘాల సభ్యులలో 40 శాతానికి మాత్రమే యిప్పుడు పరపతి లభిస్తున్నదని, యిది చాలా స్వల్పమనీ, నాల్గవ ప్రణాళిక ఆఖరుకు ఆ సభ్యుల్లో కనీసం 75 శాతానికి అయినా ఈ సదుపాయం లభించేటట్లు చర్యలు తీసుకొనవలసి ఉన్నదనీ, నిన్న యిక్కడ కేంద్ర సహకార బ్యాంకుల 34 వ సమావేశానికి ప్రారంభోత్సవం జరుపుతూ ముఖ్యమంత్రి సూచించారు.

సహకార బ్యాంకులు, తనకు కావలసిన ద్రవ్యాన్ని రిజర్వు బ్యాంకుపై ఆధారపడే బదులు డిపాజిట్లద్వారా సేకరించటం మంచిదని ఆయన సలహా యిచ్చారు. (గామీణులు పొదుపుచేసే మొత్తాలను సమీకరించేందుకు కేంద్ర సహకార బ్యాంకులు, తాలూకా కేంద్రాలు, వాణిజ్య కేంద్రాలలో శాఖలను ప్రారంభించాలన్నారు.

కేంద్ర సహకార బ్యాంకులు, తమ కార్యకలాపాలను కేవలం ఒక్క పరపతి వంటివీటి మాత్రమే పరిమితం చేసుకోకుండా, అధికోత్పత్తిని సాధించటంలో రసాయనిక ఎరువుల వాడకాన్ని రైతులలో ఎక్కువగా వ్యాప్తిచేయటానికి, సమానావ్యవసాయ క్షేత్రాల స్థాపనకుకూడా చర్యలు తీసుకోవాలని శ్రీ భక్తవత్సలం కోరారు.

## విమానాశ్రయంపోటోలు నిషేధం రద్దు

మదరాసు జనవరి 18: మీనంబాకం పౌర విమానాశ్రయపు ఆవరణలో క్రిందినుంచి ఫోటోలు తీసుకోవటంపై యిప్పుడు అమలులో ఉన్న నిర్బంధాలన్నిటిని ఉపసంహరించినట్లు భారత గజెట్‌లో ప్రకటననుబట్టి తెలియవచ్చింది.

## స్కూటర్ ప్రమాదం: ఒకని మృతి

మదరాసు, జనవరి 18: నగరానికి కొద్ది మైళ్ల దూరంలో కున్నత్తూర్ గ్రామానికి చెందిన పదిచెరువుల్ల నివ్వసాయంత్రం ఎదురు బొదురుగా ప్రయాణంచేసున్న ఒక బస్సు, ఒక స్కూటరు ఢీకొన్నప్పుడు, స్కూటర్ వెనుకసీటుమీద కూర్చున్న ఒక ఇటుకల ఫ్యాక్టరీ యజమాని కృష్ణన్, అక్కడి కక్కడే మరణించాడు. స్కూటర్ నడుపుతున్న మంగాడు వాస్తవ్యుడు పరమశివమ్ జనరల్ ఆస్పత్రిలో చేర్చారు. బస్సుడ్రైవరు పాలయ్ చౌదరిని అరెస్టుచేసి జామీనుమీద విడుదలచేశారు.

## తటస్థ వ్యయనిధి: రుల్‌కోట్లు పెంపుపై బిల్లు

మదరాసు, జనవరి 18: మద్రాసు కంటింజెన్సీ ఫండ్–తటస్థ వ్యయనిధి–చట్టాన్ని (1954) సవరించటంద్వారా యీ నిధిని, రు 150 లక్షలనుంచి రు 5 కోట్లకు హెచ్చించటానికి మదరాసు ప్రభుత్వం ఒక బిల్లును ప్రవేశపెట్టింది.

## ఆవుపాల సప్లయి

మదరాసు, జనవరి 19: నేటినుంచి ఉదయం ఆవుపాలను, కేవలం ఆవుపాలు తీసుకునే వారికి మాత్రమే పరిమితం చేసినట్లు పాల కమీషనర్ తెలియజేశారు. అంటే గేదెపాలు గూడా తీసుకునేవారికి ఆవుపాలు సప్లయి చేయరు.

మాధవరం పాల్పథెజ్కుల్లోని పశువులకు వ్యాధి రిండర్‌పెస్టు సోకటంవల్ల యీ చిక్కు ఏర్పడ్డది. గేదెపాల తగ్గించిన అయిదు శాతాన్ని యింకా పెంచరని తెలుస్తున్నది.

## ధరల అదుపు

(1 వ పేజీ తరువాయి)

4 లక్షల టన్నుల బియ్యాన్ని నిల్వచేయదలచింది. ఈ సందర్భమున సహకార సంఘాలను సంపూర్ణముగా వినియోగించుకోవడం జరుగుతుంది. టోకు వర్తకులకుకూడా కొన్ని గోలు ఏజంట్లుగా నియమిస్తారు. అయితే కన్యాకుమారి జిల్లాలోమాత్రం (వజల అవసరాల సరఫరా బాధ్యతను పూర్తిగా ప్రభుత్వమే వహిస్తుంది. ఇటీవల ఏర్పడిన ఆహార ధాన్య కార్పొరేషన్ క్రమంగా సేకరణ బాధ్యతను స్వీకరించవచ్చును. ఈ సంవత్సరానికి సేకరణను రాష్ట్రప్రభుత్వమే సాగించదలచింది. సేకరించిన ధాన్యాన్ని కార్పొరేషన్ నిల్వచేసే కేంద్రముతో చేసుకున్న ఏర్పాట్లకు లోబడి రాష్ట్రాల పలహా ననుసరించి సరుకును విడుదల చేస్తూ వుంటారు. సరుకు నిల్వచేసే నిమిత్తము మార్చి ఆఖరుకు 2 లక్షల టన్నుల సరుకు నిల్వకు వీలుగా గిడ్డంగులను నిర్మిస్తారు."

(వణాళికా పథకాలు అమలుచేస్తున్న సంతృప్తిని వెల్లడిస్తూ, మద్రాస్ రాష్ట్రం నాల్గవ ప్రణాళికలో అధికముగా అభివృద్ధి కృషికి సంసిద్ధంగా వున్నదని శ్రీ పి. చంద్రారెడ్డి అన్నారు.

"వర్తమాన సంవత్సరం ప్రణాళికా పెట్టుబడి రు 77 కోట్లు పుంటుంది. తుదకు తృతీయ ప్రణాళికక్రింద పెట్టుబడి మొదట్లో కన్న రు 59 కోట్లు అధికముగా రు 340 కోట్లవరకు వుండవచ్చును. నాల్గవ ప్రణాళికా ముసాయిదాపై ఈ సమావేశములో చర్చించుటకు మీకు అవకాశము లభించగలదు. ఈ సందర్భమున ప్రభుత్వానికి మా అ

# ఇండోనీసియా, మలేసియా తగాదా: జపాన్ మధ్యవర్తిత్వం

## ఢాంబో అభ్యర్థనకు శాటో అంగీకారం

టోక్యో, జనవరి 17: ఇండోనీసియా, మలేసియాల తగాదాలో మధ్యవర్తిత్వం నెరపటానికి జపాన్ అంగీకరించిందనీ, బహుశా అల్జీర్స్‌లో జరిగే ఆఫ్రో ఆసియా మహాసభకుముందే జపాన్, ఇండోనీసియా, మలేసియా, ఫిలిప్పీన్స్ విదేశాంగమంత్రుల సమావేశం ఒకటి ఏర్పాటుచేస్తుందనీ ఇక్కడి అధికార వర్గాల ద్వారా తెలిసింది.

జపాన్ ప్రధాని ఎయిసాకుశాటో ప్రపంచ రాజ్యసమితి ప్రధాన కార్యదర్శి ఊథాంట్ కోరికపై ఈ మధ్యవర్తిత్వానికి అంగీకరించారట.

## అమెరికా అధిక సానుభూతి చూపాలట

మలేసియా తన ఉనికికేకాక, ఈప్రాంతంలో స్వాతంత్ర్య, ప్రజాస్వామ్యం పరిరక్షణకు కూడా పోరాడుతోందనీ కనుక అమెరికా ఆ దేశంపట్ల అధిక సానుభూతిచూపి, సహాయం చేయాలనీ మలేసియా ఉపప్రధాని తున్ అబ్దుల్ రజాక్ అన్నారు.

ఇండోనీసియాకు చైనా, రష్యా, ఇతర కమ్యూనిస్టుదేశాలు బ్రహ్మాండమైన సహాయం చేస్తున్నాయనీ, మలేసియాకు అమెరికా సహాయం అవసరమైన వస్తుతనమయంలోనే దానినిచేయాలనీ సమయం మించిపోయినతర్వాత చేసే ప్రయోజనంవుండదనీకూడా ఆయన అన్నారు.

## అల్జీర్స్ మహాసభ గురించి అనుమానాలు

ఇండోనీసియాసమితినుంచి తప్పుకొనటంవల్ల ఆఫ్రో ఆసియాలో చాలాభాగం అల్జీర్స్‌మహాసభలో పాల్గొనకపోవచ్చునని అటువంటిది సంభవించేటట్లయితే జపానుకూడా ఆ మహాసభలో పాల్గొనేవిషయాన్ని పునరాలోచించవలసివుంటుందని జపాన్ ప్రధాని శాటో నిన్న పార్లమెంటులోనే అన్నట్లు వెలసింది.

ఈ అభిప్రాయం ఇక్కడి ఆఫ్రో ఆసియా వర్గాలలో చాలా ఆశ్చర్యం కలిగించింది.

# బస్సుకు ప్రమాదం

## ముగ్గురి మృతి: కొంత మందికి గాయాలు

కొట్టాయం, జనవరి 18: స్కైవేటుబస్సు ఒకటి రోడ్డుమీదనుంచి జారిపడిన కారణంగా జరిగిన ప్రమాదంలో ముగ్గురు విద్యార్థులు మరణించారు. కొంత మంది క్షతగాత్రులైనారు.

చనిపోయినవారిలో ఇద్దరు విద్యార్థులు, ఒక విద్యార్థిని వున్నారు.

ఈ ప్రమాదం కొట్టాయం-కుమిలిరోడ్డుమీద వాంజంగనం అవేచోట జరిగింది. ఇది కొట్టాయంకు తూర్పుగా 45 మైళ్ల దూరంలో వుంది.

ఈ ప్రమాదం గత రాత్రి జరిగింది. బస్సులో 60 మంది విద్యార్థులు, అధ్యాపకులు విలాసయాత్రకుపోయి తిరిగినవున్నారు. వీరంతా షేర్మాలీలోని ఎస్. ఎన్. ఎస్. కాలేజీ-యూనివర్సిటీ కళాశాలకు చెందినవారు.

## బక్షీపై ఆరోపణల పరిశీలన

### 10 రోజుల్లోగా విచారణ కమిషన్ ఏర్పాటు

జమ్మూ, జనవరి 17: బక్షీ గులాం మహమ్మద్‌పై వున్న ఆరోపణలను పరిశీలన చేసేందుకుగాను 10 రోజులలోగా విచారణ కమిషన్ ఏర్పాటు చేయబడవచ్చునని కాశ్మీర్ ప్రధాని శ్రీ సాదిక్ నేడు ఇచ్చట పత్రికా విలేకరులతో మాట్లాడుతూ అన్నారు.

మొన్న శుక్రవారంనాడు హజ్రత్ బల్ మసీదువద్ద అబ్దుల్లాఇచ్చివున్న ఉపన్యాసాన్ని గూర్చి వ్యాఖ్యానిస్తూ 20 సంవత్సరాల క్రిందట జవ్వా చెప్పిన మాటలనే ఇప్పుడు శ్రీ అబ్దుల్లా చెబుతున్నారని శ్రీ సాదిక్ అన్నారు.

## అడిషనల్ సొలిసిటర్ జనరల్ ఇంట్లో దోపిడీ

న్యూఢిల్లీ, జన 17: న్యాయశాఖ అడిషనల్ సాలిసిటర్-జనరల్ శ్రీ నీలేకేడే ఇంట్లో 14 తేదీ మధ్యాహ్నం దోపిడీ జరిగింది. కొన్ని ముఖ్యమయిన పైళ్లు, గడియారం, వస్త్రాలు, పోయాయి, శ్రీ డే ప్రస్తుతం కలకత్తాలో వున్నాడు; పోయిన వస్తువుల వివరాలుతెలియలేదు. దోపిడీ జరిగినట్లు పొరుగువారు పోలీసులకు ఫిర్యాదుచేశారు. ఆయన కూడా ఒక కేంద్రశాఖకు సంయుక్త కార్యదర్శి.

## వి. జి. దాల్వి మృతి

బొంబాయి, జనవరి 17: అతి తపాలా ఉద్యోగుల జాతీయసమన్వయ సంఘ అధ్యక్షుడు శ్రీ వి. జి. దాల్వి నేడు ఇచ్చట అస్తమించారు. ఆయన వయస్సు 78 సంవత్సరాలు.

## విపరీత దాంపత్యం

సానోరా (కాలిఫోర్నియా) జనవరి 18: 19 ఏళ్ల యువకుడు 67 ఏళ్ల "యువతి"ని పెండ్లిఆయినాడు. శుక్రవారంనాడు ఈ వివాహం జరిగింది. ఇప్పుడు వివాహానంతరం విలాసయాత్రలో వున్నారు.

పెళ్లికొడుకు పేరు ఎడ్వర్డ్ విల్సీరా. రిజిస్టరుని వద్ద వ్రాతపూర్వకమైన అనుమతిని పొంది ఈ వివాహం చేసుకున్నాడు.

పెళ్ళికూతురు పేరు కుమారి లోటెటా మేరీ లీడ్. గుమాస్తాగిరి ఉద్యోగం చేసి విరమించింది. పూర్వం ఈమెకు పెళ్లి అయింది. ఈ ఇద్దరి వయస్సులో యింత లేదా వున్నందువల్ల వివాహ మహోత్సవం కొంత అసాధారణంగా ఉన్నదని వారికి పెండ్లి కావించిన న్యాయమూర్తి అన్నారు.

## గూడ్సుబండీపై దాడి

### 9 మంది మృతి: 50 మంది క్షతగాత్రులు

జెనోవా, జన 17: జెనోవా స్టేషన్‌లో ఒక గూడ్సుబండీలో ప్రేలుడు సంభవించిన కారణంగా 9 మంది మరణించారు. 50 మంది దాకా గాయపడ్డారు. ఈ బండి 1200 పౌనుల మందుగుండు సామాగ్రి తీసుకుపోతున్నది.

ఈ చనిపోయిన వారిలో, అప్పుడే స్టేషన్‌లోకివచ్చిన ప్యాసింజరులేగాక ప్రయాణికులు ఒక ఆర్గురు వున్నారు. తక్కినవారు ప్లాట్‌ఫారంమీద నిలబడ్డవారు. క్షతగాత్రులలో 10 మందిని అస్పత్రిలో చేర్చారు. ఈ సంఘటన నిన్న జరిగింది.

## ప్రణాళికాసంఘ సభ్యుని గుజరాత్ పర్యటన

రాజకోట్, జన 17: గుజరాత్‌లో అపూర్వ పుత్తిని పెంపొందించే మార్గాలపై రాష్ట్రనాయకులతో చర్చించే నిమిత్తం ప్రణాళికా సంఘసభ్యుడు శ్రీ టి. టి. సింగ్ జనవరి 28వ తేదీన లఖాపదాబాద్‌కు వెడతారు.

సైనిక దినోత్సవసందర్భంగా 15-వ తేదీన ఢిల్లీలో జరిగిన విందులో ప్రధానమంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి 4000 మంది జవానులతో కలిసి విందు ఆరగించారు. ఈ విందులో సేనానులు, జవాన్‌లు ఏకపంక్తిన కూర్చున్నారు. ప్రధానితోపాటు జనరల్ చౌధరి, డఫేదార్ వృద్ధీసింగ్‌లను చూడవచ్చు.

# హిందీ అమలు దేశం విభజనకు దారితీస్తుంది: రాజాజీ హెచ్చరిక

## చైనా ప్రమాదం వుండగా అనైక్యత పెంచే భాషావిధానం తగదని తిరుచ్చీసభ తీర్మానం

తిరుచిరాపల్లి, జనవరి 17:

జనవరి 26 వ తేదీనుంచి హిందీని అధికారభాష చెయ్యడానికి భారత ప్రభుత్వంవారు నిర్ణయించడంద్వారా వారే చేతులారా దేశాన్ని విభజించినారని. భారత్ రెండు భాగాలుగాకాక 15 భాగాలుగా తయారయినదని స్వతంత్రపార్టీ నాయకుడు శ్రీ సి. రాజగోపాలాచారి నేడిక్కడ విమర్శించారు. తన మననునే యిప్పుడు వేరుదాటుభావం దొలచివేస్తున్నదనికూడా ఆయన చెప్పారు.

హిందీ వ్యతిరేక మహాసభకు శ్రీ రాజగోపాలాచారి ప్రారంభోత్సవం జరుపుతూ "తమిళభాషకు ముప్పువస్తుందని ఎవ్వరూ భయపడ నవసరంలేదు. ఎవ్వరూ అంతటివని చెయ్యలేరు. వచ్చిన ఉపద్రవమల్లా ఇంగ్లీషు స్థానంలో హిందీ అధికారభాష కావడమే" అని అన్నారు.

అధికారభాషకు సంబంధించిన రాజ్యాంగపు 17 వ సవరణను డి. ఎమ్. కె. నాయకులు చేసినట్లు తగుచెప్పడంతో గంగలో త్రొక్కవలెనని రాజాజీ అన్నారు.

హిందీని అధికారభాషగా చేసే కార్యక్రమానికి కేంద్రప్రభుత్వం తిలోదకాలిచ్చేదుకు ఒప్పుకోలేదని ఈ సభవారు నిర్ణయించారు. ఇందుకు గట్టి ఉద్యమాన్ని తలపెట్టారు కూడా.

తమిళనాడు, మహారాష్ట్రి, కేరళ, కర్ణాటక ప్రాంతాలనుంచి 700 మందికిపైగా ప్రతినిధులు మహాసభకు హాజరైనారు.

ప్రభుత్వపు ఉత్తర ప్రత్యుత్తరాలలో హిందీ ఉపయోగించాలనే కేంద్రప్రభుత్వపు ఉత్తరవుగురించి శ్రీ రాజగోపాలాచారి తన ప్రసంగంలో ప్రస్తావించి మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్, బీహార్‌లకు ఆ పుత్తరవు వర్తింపజెయ్యడంద్వారా, ఇతర రాష్ట్రాలలో హిందీ, ఆంగ్లములు రెండూ ఉపయోగించడానికి అనుమతించడం ద్వారా ప్రభుత్వమే దేశవిభజన సాధించిందని, ఇందుకు డి. యం. కె. మిత్రులు ప్రభుత్వానికి కృతజ్ఞతాబద్ధులు కావాలని అన్నారు.

విచ్ఛిన్నకర భావాలను అణచివేయడానికి చట్టంచేసిన ప్రభుత్వం స్వహస్తాలతోనే దేశాన్ని రెండు బ్లాకులుగా విడగొట్టడం అభ్యర్థనీయమని విమర్శించారు. ఇట్టి చర్యల వల్ల ఏర్పడినలో గందరగోళస్థితి, సంక్షోభం రాక తప్పదని హెచ్చరించారు.

### నెహ్రూ మొదలు...

శ్రీ రాజగోపాలాచారి తన ప్రారంభోపన్యాసంలో ఇంకా యిలా అన్నారు:

నెహ్రూ మొదలుకొని మన నాయకులు హిందీ, హిందీ వాడుకలోలేని రాష్ట్రాలపై బలవంతంగా నన్నడానా రుద్దనని పదేపదే హామీయిచ్చి వున్నారు. ఇప్పుడు నారు ఆంగ్లమును ఎంచుకోడానికికూడా అవకాశంయిచ్చి వున్నాయికదా అని అనవచ్చు. కాని నిజానికి పార్లమెంటుచేసే ఏ చట్టమైనా దేశంలో ఒక ప్రాంతంకాక దేశమంతటికీ వర్తిస్తుంది. అంచేత వారు నిజం తప్పారన్నమాట.

"జనవరి 26 ను డి. ఎం. కె. వారు శోకదినంగా పరికణించదలచారు. అధికారభాష విషయంలో కేంద్ర ప్రభుత్వం చెప్పను, నిజానికి, డి. ఎం. కె. వారికంటె నేను చెప్పేటప్పుడు బాగుపడ్డాయివున్నాను. అయినా ఆరోజున నల్లజెండాలు ప్రదర్శించవలసిన అగత్యంలేదు. జనవరి 26 న జాతీయపతాకమే అనందానికి బదులు శోకచిహ్నంగా వుంటుంది. ఆంగ్లమును హిందీలోనికరాణే జనవరి 26 నుంచి దేశాన్ని పాలించే యోగ్యత ప్రభుత్వానికిలేదు.

### తమిళం అధికార భాష కాకూడదా?

ఒక ఉత్తరభారతీయుడు తమిళంలో నాకు ఒక తప్పులేఖనాలేయండా ఉత్తరం వ్రాశాడు. ఉత్తరభారతంలో తాము తమిళం అభ్యసిస్తున్నప్పుడు దాక్షిణాత్యులు హిందీని వ్యతిరేకించరాదని ఆయన అంటలో పేర్కొన్నారు. అటువంటప్పుడు తమిళమే ఎందుకు అధికారభాష కాకూడదో నాకు తెలియకుండావుంది."

సభాధ్యక్షతవహించిన శ్రీ వి. టి. రాజశేఖరన్ మాట్లాడుతూ ఏకజాతిగా భారతీయులను సంఘటితపరచి స్వాతంత్ర్యమును సాధించుటకు తోడ్పడిన ఆంగ్లము శకముందుకూడా అధికారభాషగా వుండవలసిన్నారు.

కోయంబత్తూర్ ప్రముఖ పారిశ్రామికవేత్త శ్రీ జి. డి. నాయుడు మాట్లాడుతూ ఆంగ్లమును విదేశభాషగా యెంచరాదన్నారు. ప్రసంగ రాజ్యాలలో సంబంధాలకు అవసరమైన ఆంగ్లము దేశానికి మేలుచేసేదని కేంద్ర విద్యాశాఖమంత్రి శ్రీ ఎమ్. సి. చాగ్లాయే చెప్పివుండడం గమనార్హమన్నారు.

డి.ఎమ్.కె. ఫిర్యాదుబ్లాక్, ముస్లింలీగ్, రిపబ్లికన్ పార్టీ నాయకులుకూడా కేంద్రప్రభుత్వ వైఖరిని విమర్శిస్తూ మాట్లాడారు.

### తీర్మానాలు

హిందీని బలవంతంగా విధించడం అవివేకమూ, అన్యాయమూ, విపత్కరంలోకూడిన క్రూరత్వమూ అని ఇండిస్తూ సభవారు ఒక తీర్మానం ఆమోదించారు.

రాజ్యాంగ సవరణద్వారా రాజ్యాంగపు 17వ విభాగాన్ని కాలనిర్ణయం కాకుండా అనిపేయాలనీ, లోగడవలె ఆంగ్లము అఖిలభారత భాషగావాలనీ, రాష్ట్రాలు తమ తమ భాషల విషయంలో స్వయంవిధానాలను అనుసరించాలనీ ఇంకొక తీర్మానం ఆమోదించారు.

హిందీ వాడుకలోలేని కాంగ్రెస్ ప్రభుత్వాలు అసలు పరిస్థితిని ఢిల్లీకి నివేదించలేని స్థితిలో ఉన్నాయని సభవారన్నారు. ఈ రాష్ట్రాల ప్రజలను ద్వితీయశ్రేణిపౌరులుగా తయారు చెయ్యడం ఖండించారు.

శత్రువులనుంచి దురాక్రమణ పొంచివున్న సమయంలో ప్రజలను రాజకీయంగా, ఆర్థికమైన విషయంలోను ఏకంచెయ్యడంపోయి వేర్పాటుమార్గాన్ని భారతప్రభుత్వం అనుసరించడం తప్పు అని అన్నారు.

సభాంతంలో "ఆంగ్లం అభ్యసించండి" అని రాజాజీ హితవు చెప్పారు.

# తెలుగును అధికారభాషగా ప్రకటనకు సత్వర చర్యలు

## శాసనసభను సమావేశపరచడమో, ఆర్డినెన్స్ జారీచేయడమో జరగాలని శ్రీ వావిలాల సూచన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 18: తెలుగును రాష్ట్ర అధికారభాషగా ప్రకటించవలసిందని ప్రభుత్వాన్ని కోరుతూ శాసనసభ స్వతంత్ర సభ్యుడు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య నిన్న ఇక్కడ ప్రకటనచేశారు.

అందుకొరకైన తక్షణమే రాష్ట్ర శాసనసభను సమావేశపరచాలనీ, అలా కనీసక్షంలో త్వరలో ఆర్డినెన్స్ అయినా జారీ చేయాలనీ శ్రీ గోపాలకృష్ణయ్య సూచించారు.

శ్రీ వావిలాల తరుపు ప్రకటనలో ఇంకా యిలా అన్నారు: "కేరళ, నాగభూమిసహా మిగిలిన రాష్ట్రాలలో తమతమ ప్రాంతీయ భాషలను అధికార భాషలుగా ప్రకటించగా, భాషా ప్రయుక్త రాష్ట్రాల ఉద్యమానికి అగ్రగామి అయిన ఆంధ్రదేశ్ ఇంకా రాష్ట్ర అధికార భాషలేని స్థితిలో ఉండడం అత్యంత దురదృష్టకరం.

"రాజ్యాంగ సవరణద్వారా ఇంగ్లీషు అనుబంధ భాషగా కొనసాగిస్తున్నప్పటికీ జనవరి 26 నుండి దానికి అధికారభాషా ప్రతిత్తి ఆంటిన్నుంది. సవరణలోని 'మె' అనే పదంలో అని తప్పక అర్థంచేసి తిరవలసింది కాజాలదు. హిందీ రాష్ట్రాలవారు ఇంగ్లీషు అనుబంధ అధికారభాషగా అనుసరించితీరవలసిన అగత్యం తమరాజ్యంగా పరిగణనపొందిన హిందీనే వారు ఉపయోగించుకోవచ్చు.

"తెలుగును అధికారభాషగా స్వీకరించి పరిపాలనలోనే అధికార కార్యకలాపాలను తెలుగుభాషలోనే నిర్వహించాలని 1954 సెప్టెంబర్ 29 న తేదీన ఆంధ్ర అసెంబ్లీ తీర్మానించింది. ఇట్టిపరిస్థితి ఏర్పడవచ్చుననే భావనతో, తెలుగును అధికారభాషగా ప్రకటించవలసిందని నేను అనధికార బిల్లుద్వారా కోరుతూవచ్చాను. గత డిశంబర్ 4 న తేదీన ఆబిల్లును ప్రవేశపెట్టడానికి అనుమతించినప్పుడుమినహా ప్రతివర్యాయం దానిని త్రోసిపుచ్చుతూ వచ్చారు. ఇప్పటికి 1965 జనవరి 26 వ తేదీ సమీపిస్తున్నది. శాసనరీత్యా ప్రకటించిన అధికారభాషేదీ ఆంధ్రదేశంలో లేదు. జనవరి 26 వ తేదీలోగా రాష్ట్ర అసెంబ్లీని సమావేశపరచి తెలుగును అధికారభాషగా ప్రకటించే శాసనాన్ని ఆమోదించడమే ఏకైక మార్గం. అలా జరగనినడంలో రాజ్యాంగరీత్యా ఇంగ్లీషుస్థానాన్ని హిందీ ఆక్రమిస్తుంది. ఇంగ్లీషునకూడా అనుమతించారని వారించవచ్చుకాని ఇంగ్లీషును అనుబంధభాషగా గుర్తించారుకాని ప్రధానాధికారభాషగా కాదు. అందుకొరకైన అసెంబ్లీ సమావేశం ఏర్పాటుచేయక తప్పదు. అందుకు వ్యవధి చాలదనుకొంటే ఆర్డినెన్సును జారీ చేయవలసి ఉన్నది.

"ఆర్డినెన్స్ జారీకి మారుగా అసెంబ్లీని సమావేశపరచమనే ప్రజాస్వామ్య పద్ధతినే ప్రభుత్వం అనుసరించగలదని ఆశిస్తున్నాను. అన్ని రాష్ట్రాలలోను ఒక్క పంజాబ్‌మాత్రమే ఈ విషయంలో ఆర్డినెన్సును జారీచేసింది."

# తొంగోలో తిరిగితిరుగు బాటుదార్ల విజృంభణ

లియోపాల్డ్‌విల్, జనవరి 18: కాంగో తిరుగుబాటుదార్లు తిరిగి విజృంభిస్తున్నారు. కివు రాష్ట్రంలో 'ఉవిరా' అనే పట్టణంమీదకు వస్తున్నారు. ప్రభుత్వసైన్యాలపై విప్లవసైన్యాల ఒత్తిడి అధికమైనట్లు ఇక్కడకు అందుతున్న వార్తలనుబట్టి తెలుస్తున్నది.

ఈ విప్లవకారులలో అధికులు 'సిపులేరే' జాతికి చెందినవాళ్లు. ఇప్పుడు వారు 'ఉవైరా' పట్టణాన్ని చుట్టుముట్టి, దాడులు కొనసాగిస్తున్నారు.

ఉవైరాపట్టణం టాంగానికా సరస్సు. ఉత్తరపు అగ్రంలోవుంది. కివురాష్ట్రంలో ముఖ్య పట్టణమైన 'బుకావూ'కుకు దక్షిణంగా 60 మైళ్ల దూరంలోవుంది. మే 15న తిరుగుబాటుదార్లు దీన్ని పట్టుకున్నారు. ఆ తర్వాత దక్షిణంగాను, పశ్చిమంగాను విస్తరించారు. ఆతర్వాత ఈపట్టణం ప్రభుత్వం సేనల వశమైంది కాని అనుబట్టువక్కలనుంచి విప్లవకారులను త్రోసివెయ్యలేకపోయారు.

ఉత్తరాన ప్రభుత్వబలాలు "అతేలా"పట్టణాన్ని పశ్చిమనుకున్నాయి' ఇది స్టాన్లీవిల్‌కు ఉత్తరంగా 15 మైళ్లదూరంలోవుంది. ఇంతవరకు ఇది మూడుసార్లు చేతులుమారింది.

# గురుద్వారా ఎన్నికలు

## పోటీవర్గాల స్థానాలు

అమృత్‌సర్, జన 17: శిరోమణి గురుద్వారా ప్రబంధక్ కమిటీ ఎన్నికలలో ఇప్పటివరకు తమకు 69 స్థానాలు వచ్చినవని సంత్ ఆకాలీదళం, తమకు 33 స్థానాలు లభించాయని మాస్టర్ తారాసింగ్‌వర్గం ప్రకటించాయి. మొత్తం స్థానాలు 140. తెండు నియోజకవర్గాలలో ఎన్నిక హైకోర్టు ఉత్తర్వుతో ఆగిపోయింది.

# దక్షిణ రైల్వే

## టెండరు నోటీసు

ఈ క్రింద తెలుపబడిన స్టేషనులందలి లోకో యార్డులలో 1-4-1965 నుండి 31-3-1966 వరకుగల పన్నెండు నెలల కాలము బోగ్గు బూడిదను, ప్రోగు చేయుటకు పిండర్లును యేరి పెట్టుటకు సీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి.

టెండర్లను సీలువేసిన కవర్లలో మాత్రమే నిర్ణీత ఫారములలో దాఖలుచేసికొనవలెను. డివిజనల్ పే మాస్టర్, దక్షిణ రైల్వే, విజయవాడ, వారికి సదరు టెండరు ఫారముల ఖరీదు క్రింద అయిదు రూపాయలు మాత్రము (ఈ సొమ్ము యే స్థితిలోగాని తిరుగు జమరాదు) చెల్లించి పొందిన రశీదును డివిజనల్ సూపరింటెండెంటు (మెకానికల్), విజయవాడ వారికి దాఖలుపర్చి యీ ఫారములను పొందవలెను.

ప్రోగుపెట్టవలసిన సుమారు పరిమాణము, టెండరు సుమారు విలువ, టెండర్లు చెల్లించవలసిన యెర్నెస్టు సొమ్ము, యీ క్రింద ఒక్కొక్క షెడ్డునకు యెదురుగా తెలుపబడియున్నది. ఎర్నెస్టు సొమ్మును 10—2—1965 తేదీ మధ్యాహ్నము 3 గంటలలోగా డివిజనల్ పే మాస్టర్, విజయవాడ, దక్షిణ రైల్వే, వారికి చెల్లించవలెను.

| వరుస నెం. | షెడ్డు పేరు | చెల్లించవలసిన ధరావతు సొమ్ము | ప్రోగు పెట్టవలసిన బూడిద ఘన మీటర్లు | టెండరు సుమారు విలువ |
|---|---|---|---|---|
| | | రు. | | రు. |
| 1. | గూడూరు | 425 | 3,000 | 8,500 |
| 2. | బిట్రగుంట | 1400 | 26,974 | 27,840 |
| 3. | తెనాలి | 190 | 3,105 | 3,800 |
| 4. | విజయవాడ | 1490 | 28,478 | 29,700 |
| 5. | రాజమండ్రి | 1460 | 28,200 | 29,200 |
| 6. | కాకినాడ | 195 | 1,510 | 3,900 |
| 7. | భీమవరం | 130 | 310 | 2,640 |
| 8. | మచిలీపట్నం | 60 | 440 | 1,200 |
| 9. | తాడేపల్లి | 260 | 2,700 | 5,200 |
| 10. | మూలపల్లి | 100 | 906 | 2,000 |
| 11. | దొనకొండ | 420 | 16,000 | 8,400 |
| 12. | గుంటూరు | 240 | 1,275 | 4,740 |

టెండర్లను, డివిజనల్ సూపరింటెండెంటు (మెకానికల్), విజయవాడ వారికి 12-2-1965 తేదీ మధ్యాహ్నము 3 గంటలలోగా దాఖలుచేయవలెను.

టెండరు ఫారములకై పోస్టుద్వారా పంపు మనియార్డరును 6-2-1965 తేదీ మధ్యాహ్నము 3 గంటల తరువాత డివిజనల్ పే మాస్టర్ వారు అందుకొనరు. కాని స్వయముగా పొందుట కొనదలచినవారు టెండరు ఫారము ఖరీదును డివిజనల్ పే మాస్టర్, విజయవాడ, దక్షిణ రైల్వే, వారికి 10-2-1965 తేదీ మధ్యాహ్నం 12 గంటలవరకు చెల్లించి పొందవచ్చును.

టెండర్లతో ప్రస్తుతపు ఇన్‌కంటాక్సు క్లియరెన్సు సర్టిఫికేటు జతపర్చి పంపవలెను. ఆ విధముగాలేని టెండర్లు గమనింపబడవు.

అందుకొనబడిన టెండర్లను 12-2-1965 మధ్యాహ్నము 3-30 గంటలకు అప్పటిలో హాజరైయుండు టెండరర్లు లేక వారి అనుమతిపొందిన ప్రతినిధుల యెదుట డివిజనల్ సూపరింటెండెంటు (మెకానికల్), దక్షిణ రైల్వే, విజయవాడ వారి ఆఫీసులో తెరువబడును. డివిజనల్ సూపరింటెండెంటు, విజయవాడవారు యే టెండరునుగాని లేక అన్ని టెండర్లనుగాని, యెట్టి కారణములు తెలుపకయే నిరాకరించుటకు అధికారం పొందియున్నారు.

విజయవాడ 7—1—1965. | డివిజనల్ సూపరింటెండెంటు (మెకానికల్) దక్షిణ రైల్వే, విజయవాడ.

# దక్షిణ రైల్వే - విజయవాడ డివిజన్

## టెండరు నోటీసు నెం. B/W/132/1/65-66

డివిజనల్ సూపరింటెండెంట్, దక్షిణ రైల్వే, విజయవాడ వారిచే 1-4-1965 నుండి 31-3-1966 వరకు ఈ క్రింది స్థలములలో ప్రోగునుడు 1/8"కంటే తక్కువ పరిమాణంగల రాతిని బొగ్గును, బూడిదను కొనుగోలు చేసి, తీసికొనిపోవుటకు సీలువేసిన టెండరులు కోరబడుచున్నవి.

| స్టెప్ | విస్తీర్ణము | కాంట్రాక్టు సుమారు విలువ | చెల్లించవలసిన ధరావతు సొమ్ము |
|---|---|---|---|
| | | రు. | రు. |
| I | గుమ్మిడిపూండి (చేరక) నుండి తలమంచి (చేరక) వరకు | 46,522 | 1,163 |
| II | తలమంచి (చేరి) నుండి ఉలవపాడు (చేరక) వరకు | 37,000 | 925 |
| III | ఉలవపాడు (చేరి) నుండి చుండూరు (చేరక) వరకు | 54,733 | 1,368 |
| IV | చుండూరు (చేరి) నిజయవాడ వరకు (చేరక) తాడేపల్లి, గుంటూరు లి. జి. వాటర్ కాలములు మినహాయిస్తూ, రేపల్లి (చేరి) వరకు-చుండూరు నుండి వేటపాలెం వరకు | 35,575 | 889 |
| V | నిజయవాడ-ట్రాఫిక్ లాడ్ లోకో యార్డు | 82,575 | 2,064 |
| VI | నిజయవాడ (చేరక) నుండి తాడేపల్లిగూడెం (చేరి) వరకు | 17,855 | 446 |
| VII | విజయవాడ (చేరక) నుండి మచిలీపట్నం పోర్టు (చేరి) వరకు; నిడదవోలు (చేరక) నుండి నరసాపూరు (చేరి) వరకు, గుడివాడ (చేరి) నుండి భీమవరం (చేరి) వరకు, విజయవాడ నుండి రామవరప్పాడు గేటు వరకు | 12,100 | 303 |
| VIII | తాడేపల్లిగూడెం (చేరక) నుండి రాజమండ్రి (చేరి) వరకు | 23,375 | 584 |
| IX | రాజమండ్రి (చేరక) నుండి దువ్వాడ (చేరి) వరకు సామర్లకోట నుండి కాకినాడ (చేరి) వరకు | 15,100 | 378 |
| X | దోనకొండ (చేరి) నుండి గుంటూరు (చేరక) వరకు 492/GNT మైలు వద్దగల పంపుహౌజ్‌తో (చేరి) | 26,055 | 651 |
| XI | గుంటూరు బిజి & ఎంజి (చేరి) నుండి తాడేపల్లి బిజి & ఎంజి (చేరి) వరకు, మరియు గుంటూరు నుండి మాచెర్ల వరకు — నాగార్జునసాగర్ ఎమ్ పైడింగు (చేరి)-కాని ఇందులో గుడివాడి పోల్టు నుండి భూపాలపల్లి పోల్టువరకు చేర్చబడదు | 50 908 | 1,272 |

1. టెండరు ఫారముల జారీకి ఆఖరు తేదీ: 24-2-65 మధ్యాహ్నం 12 గంటలు
2. డివిజనల్ పే మాస్టర్, దక్షిణ రైల్వే, విజయవాడ లేక చీఫ్ క్యాషియర్, దక్షిణ రైల్వే, మద్రాసువారికి ఒక్కొక్క సెక్షనుకు ఎర్నెస్టుసొమ్ము చెల్లించుటకు ఆఖరుతేదీ: 24-2-65 మధ్యాహ్నం 12 గంటలు.
3. టెండర్లు అందుకొనుటకు ఆఖరు తేదీ: 24-2-65 సాయం 3 గంటలు
4. టెండర్లు తెరువబడు తేదీ: 24-2-65 సాయం 4 గంటలు

టెండరు ఫారములు కావలసినవారు (ఇతరులకు మార్చబడినవి) ఒక్కొక్క ఫారమునకు టెండరు ఫారము ఖరీదు క్రింద రు. 5-00 (అయిదు రూపాయలు) ను డివిజనల్ పే మాస్టర్, దక్షిణ రైల్వే, విజయవాడవారికిగాని లేక లూప్ రైల్వేమీది మరే స్టేషను మాస్టరుకుగాని చెల్లించి, పొందిన రశీదును డివిజనల్ సూపరింటెండెంటు (వర్క్స్) దక్షిణ రైల్వే, విజయవాడవారి ఆఫీసునందు దాఖలుపరచి పొందవచ్చును. టెండరు దాఖల్యమెంట్లను చెల్లించబడిన డబ్బును యెట్టి పరిస్థితులలోను వాపసు యివ్వబడదు. ఇతర వివరములు టెండరు ఫారము చూసి తెలుసుకొనవచ్చును.

# జాషువా 'క్రీస్తు చరిత్ర'కు సాహిత్య అకాడమీ అవార్డు



శ్రీ జాషువా.

న్యూఢిల్లీ, జనవరి 17: శ్రీ గుర్రం జాషువా రచించిన 'క్రీస్తుచరిత్ర' పద్యకావ్యానికి భారత సాహిత్య అకాడెమీ బహుమతి లభించింది.

ఈ అకాడమీ కార్యవర్గం నేడిక్కడ దాని అధ్యక్షులయిన రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ అధ్యక్షతన సమావేశమై 1964వ సంవత్సరంలో అకాడమీ బహుమతులకు 13 పుస్తకాలను ఎంచారు. అకాడమీ సంబంధిదారుల సిఫారసులు ఆధారంగా వీటిని ఎంచటం జరిగింది.

ఈ బహుమతులు పొందినవారికి ప్రశంసతోకూడిన రాగవుకం, రూ. 5000/- లు ఫిబ్రవరి 15-న జరిగే ఒక సభలో అందజేస్తారు.

సంస్కృతం, తమిళం, ఇంగ్లీషు భాషలలో పుస్తకాలకు వేటికీ ఈ యేటి బహుమతి లభించలేదు.

వివిధభాషలలో బహుమతులు పొందిన గ్రంథాలు, కర్తల వివరాలు: అస్సామీ-'అసమీర్ లోక్-సంస్కృతి,' (పరిశోధన) కె. శీ దాస్; బి. కె. బరువా, బెంగాలీ 'జాతా దూరే జాయ్' (కావ్యం), శ్రీ సుభాష్ ముఖోపాధ్యాయ. గుజరాతీ 'జైవేద్య,' (వ్యాసాలు) శ్రీ డి. ఆర్. మన్‌కడ్, హిందీ-'అంగదకో పరిధ్యార్,' (కావ్యం). 'అగ్నేయు, (శ్రీ ఎమ్. హెచ్. వాత్స్యాయన్), కన్నడ-'క్రాంతి కల్యాణ,' (నవల), శ్రీ బి. పుట్టస్వామయ్య. మళయాళం-'అయ్యప్పన్,' (నవల), శ్రీ పి. కేశవదేవ్, మరాఠి-'స్వామి' (నవల). శ్రీ రంజిత్ దేశాయ్. ఒరియా-'అమ్మభేసి,' (స్త్రీయవరి(త), పండిత నీలకంఠదాస్, పంజాబీ-'సబ్బి'-(కావ్య), శ్రీ ప్రభాజ్యోతికౌర్, ఉర్దూ-'మేరీ పాటిష్-ఇ-ఉమర్ ఇ-గుర్జా' (కావ్యం) శ్రీ అనంద నారాయణ ముల్లా, సింధీ-'అమూభా, అమోద్,' (జ్ఞాపకాలు) సంస్కృత పరిశోధన-' తాంత్రిక వాఙ్మయశాస్త్రగృహ్య,' (హిందీవ్యాఖ్యానం) శ్రీ గోపీనాథ కవిరాజ్.

## మారిషస్ ప్రధాని హైదరాబాద్ రాక

హైదరాబాదు, జనవరి 19: మారిషస్ ప్రధాని బోంబాయినుండి నిన్న ఉదయం ఇక్కడికి వచ్చారు. పగలంతా ఆయన రెండు రోజులపాటు ఉంటారు. రాష్ట్రపతిముఖ్యమంత్రి, ఉప్పలధికారులు, అనధికార ప్రముఖులు అతిథికి విమానాశ్రయంవద్ద స్వాగతం చెప్పారు.

## నగర వీధులలో గోవులకళేబరాలు

### కబుత్తర్‌ఖాన, చార్‌మహల్ ప్రాంతంలో అసాధారణ దృశ్యం

హైదరాబాద్, జనవరి 18: కబుత్తర్ ఖాన, చార్‌మహల్ ప్రాంతాలలోని వీధులలో నిన్న తెల్లవారేసరికి అరడజను గోవుల చర్మపు కళేబరాలు పడి ఉండడం ప్

## గంటల పంచాంగం

శ్రీ క్రోధి సం॥ పుష్య బ॥ విదియ 1965 సం॥ జనవరి 19 మంగళవారం

మం॥ విదియ ప 12 2 ఆశ్లేష ఉ 12-39; వర్జ్యం రా 11-32 ల 12-58 కు.

బ తదియ జనవరి 20 బుధవారం

ఖ॥ తదియ ప 1-3, ఏప్రిల్ 22 తి శ 6-39, మఘ ప 10 24 వర్జ్యం సా. 5-51 ల 7-20 కు.

## ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరింపని
వరవర యప్రియము తన మనంబునకుం దా
నొరులకు నవి సేయకునికి
పరాయణము పరమ ధర్మపథములెల్లన్.
(మహాభారతము)

శ్రీ క్రోధి సం॥ పుష్య బ॥ విదియ
మంగళవారం

## రైతులకు అవార్డులు

1966 నుంచి రిపబ్లిక్ దినోత్సవంనాడు ఉత్తమ కర్షకులకు కూడా అవార్డులు, బిరుదులు ఇవ్వాలన్న నిర్ణయం జరిగింది.

ఇదిఅధికోత్పత్తినిప్రోత్సహించడంకోసం జరిగిన నిర్ణయం. ఇట్లా అవార్డులు, బిరుదులు ఇవ్వడంవల్ల వారిని సంఘంలో తగువిధంగా గుర్తించడం, మర్యాదచేయడం జరుగుతుందన్ని, అటువంటి గౌరవాదికాల వలనా వారిలో అధికోత్పత్తి కోసమైన దీక్ష ఏర్పడుతుందని ఎంచువల్ల భావించబడుతున్నది.

ఈ పథకం ప్రకారం వ్యవసాయంలోను, పశుసంపద పోటీల పెంపకంలోను బాగా కృషిచేసిన ప్రముఖ వ్యవసాయదారులను ఒక్కొక్క రాష్ట్రం నుంచి రిపబ్లిక్ దినోత్సవంనాడు రాజధానికి ఆహ్వానించి వారికి బిరుదు ప్రదానాలుచేసి గౌరవిస్తారు.

ఇట్లా గౌరవించడం కొన్ని కొన్ని సందర్భాలలో కొన్ని కొన్ని చోట్ల జరుగుతున్నది. పంటలలో పోటీలు మొదలైనవి పెట్టి 'కృషి పండిత్' మొదలైన బిరుదులు ఇస్తున్నారు. అయితే ఇది ఏకదేశంగా జరుగుతున్నది. అందువల్ల దీన్ని దేశంలో ఉన్నత స్థాయిలో జరిపించడం బాగుంటుందని, అట్లా చేస్తే రైతాంగంలో ఉత్సాహ శక్తి ఇనుమడిస్తుందని అభిప్రాయం.

అయితే ఇటువంటి ఏర్పాట్ల వల్ల పెద్ద రైతులకు బిరుదుల మోజు అధికం అయితే వారిలో ఉత్సాహాదీప్తికల్గవచ్చు. ఇక్కడ 'కీర్తి' అన్న వస్తువు ప్రధానంగా ఉపయోగించబడుతున్నది. కీర్తి లోభం జనంలో అధికం గనుక ఈ ఆలోచన కూడా సరియైనదే అనిపిస్తుంది. ఇప్పుడు ఈ బిరుద ప్రదానాదికమైన వ్యవహారానికి సంబంధించి పేర్కొనబడిన వ్యవసాయరంగం మూడు విభాగాలలోను వ్యవసాయం అన్నది చాలా పెద్ద మాట. అది అన్నింటికి అనువర్తించవచ్చు. అక్కడ చిన్న రైతుకు కూడా బిరుదులను పొందాలన్న మమత కల్గవచ్చు. కాని లోటులు, సరుసోషణ ఇవి సామాన్యపు రైతులు నిర్వహించే పనులు కాదు. కనుక ఈ బిరుద ప్రదాన కార్యక్రమం ధనవంతులైన రైతులకు తప్ప, సన్నరకం రైతులకు ఏ విధంగాను ఉపయోగపడగలదని అనిపించడం లేదు.

పోతే అసలు రైతుకుగాని, మరి ఇంకొకరికిగాని, వారు చేస్తున్న కృషియందు ఉత్సాహం అధికం కావాలంటే ఇటువంటి బిరుద ప్రదానాలమూలంగా పని జరగదు. కొంతమందికి ఇందువల్ల ఏదో గౌరవాన్ని పొందుతున్నామన్న భావం కల్గవచ్చు. కాని ఉత్సాహశక్తికి, డబ్బు రూపేణా కల్పించే ప్రోత్సాహాలానికి దగ్గర సంబంధం వుంది. ఈ సహాయం అప్పులు చేకూర్చడం మొదలైన కార్యక్రమాల ద్వారానే జరిగాలని లేదు. పైగా దేశంలో రైతుకు ప్రభుత్వంవల్ల నేమి, ఇతర ఆర్థిక సంస్థల వల్ల నేమి, లభిస్తున్న సహాయం వల్ల, అతనికి అవసరమైన సహాయంలో ఎక్కువభాగం లభించడం లేదు. కాబట్టి రైతుకు తగు సహాయం ఎట్లా చేయడమా అన్న ఆలోచన జరగడం ఈ సందర్భంలో ముఖ్యం అనితోస్తుంది. ఈవిధంగాకూడా ప్రభుత్వంఆలోచనలు జరుగుతున్నాయి. అందుకోసం పథకాలుకూడా వేసుకొని అమలుజరుపుతున్నారు. అయితే ఇక్కడ ఇంకో ఆలోచన కూడా చేస్తే బాగుంటుందన్ని అనిపిస్తున్నది. రైతుమీద పన్ను భారం అధికంగా వుంది. ముఖ్యంగా భూమిశిస్తు విషయంలో చిన్నరైతు, పెద్దరైతు అన్న భేదం లేకుండా ఏక పద్ధతిలో ఆపన్ను విధింపబడుతున్నది. అందువల్ల పంట బాగా పండించిన రైతుకు, శిస్తులో రాహితీ ఇస్తామని అంటే, అతనిలో ఇట్టి బిరుదులు, అవార్డులు ఇస్తామన్న దానికన్నా ఎక్కువ ఉత్సాహం కల్గవచ్చు. ఇటువంటి పద్ధతి పూర్వం లేకపోలేదు. ఈ పద్ధతి అనాదిగా ఈ దేశంలో అవలంబించబడి వుంది. ఇట్లా చేయడంవల్ల ఎవరో కొందరు రైతులకుగాక, రైతాంగం అంతటికి ప్రోత్సాహం ఇచ్చినట్లవుతుంది. అధికోత్పత్తి చేయడంలో వారిలో అహమహమిక కూడా వృద్ధి అవుతుంది. కేంద్రము, రాష్ట్రములుకూడా ఈపద్ధతిలో రైతుకు ప్రోత్సాహం కల్పిస్తే ఎట్లావుంటుందో ఆలోచించడం ఉచితంగా వుంటుందని సూచనచేయడం అనుచితంకాదు.

## సర్ చర్చిల్ పరిస్థితి

### క్షీణించినట్లు డాక్టర్ల ప్రకటన

లండన్, జనవరి 18: సర్ విన్‌స్టన్ చర్చిల్ పరిస్థితి ఉపద్రవకరంగా వుంది. నిన్నటికన్నా నేడు ఆయన పరిస్థితి క్షీణించింది.

వగలంతా ఆయన పరిస్థితి బాగా వున్నట్లే కన్పించిందిగాని, తర్వాత వెడిపోయిందని డాక్టర్లు ప్రకటించారు.

విన్స్టన్ చర్చిల్‌గారి వైద్యుడు లార్డ్ మొరాన్ ఆయనతో 40 నిమిషాలపాటు గడిపారు.

బ్రిటిష్ మెడికల్ అసోసియేషన్ ప్రతినిధి కూడా సర్ చర్చిల్ పరిస్థితి క్షణక్షణానికి క్షీణిస్తున్నదని ప్రకటించారు.

చర్చిల్‌గారి పుత్రుడు శ్రీ రాండాల్ఫ్ చర్చిల్ వారి పుత్రులిద్దరు సహా తండ్రిదగ్గరకు వచ్చారు. ఆ తర్వాత చర్చిల్‌గారి కూతురు సారా, మనుమరాలు సిలియాలు వచ్చారు.

చర్చిల్‌గారి పరిస్థితి క్షణక్షణానికి క్షీణిస్తున్నది. ఆయన ఇప్పుడు దాదాపు మృత్యుముఖంలో వున్నారు.

వైద్యనివేదికలు 'సర్ చర్చిల్ స్థితి నమాద భూయిష్టంగా వున్నది' అన్నారు.

నాడి బాగా ఆడటంలేదని లార్డ్ మొరాన్ పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ అన్నారు.

సర్ చర్చిల్ శరీరంలో రక్తప్రసరణం దెబ్బతిన్నదని ఇంకో వైద్యనివేదిక అన్నారు.

"రక్తప్రసరణ దెబ్బతినకుండా పరిస్థితి ఇట్లా విషమించేందుకు వీలులేదని కూడా ఆయన అన్నారు.

ప్రపంచంలో అన్నిమూలలనుంచి వేలకొలది సందేశాలు వచ్చివస్తున్నాయి.

సర్ చర్చిల్ పరిస్థితివల్ల తీవ్రమైన ఆందోళనను వ్యక్తంచేస్తూ పోప్‌నుంచి ఒక సందేశం వచ్చింది.

డా॥ ఎన్ క్రుమా వద్దనుండి కూడా ఒక సందేశం వచ్చింది.




పైనికదినోత్సవ సందర్భంలో గాజా, నియుత్సాం, లవకోటలోని తపాలా కచేరీలు జనవరి 15 న సైన్యపు స్మారక తపాలాబిళ్లలను విడుదల చేశాయి. దీనితోపాటు ప్రత్యేకంగా 4-పాయింటవ మొదటిరోజు కవరుకూడా విడుదలయింది. గాజాలో విడుదలచేసిన బిళ్లలపై "యునెఫ్" గుర్తువున్నది. మిగతా రెండుచోట్ల విడుదలచేసిన బిళ్లలపై "ఐ. పి. పి." గుర్తువున్నది.

# మానవత్వాన్ని వికసింపచేసే ఆర్థికవ్యవస్థ ఆవశ్యకత

### వికేంద్రీకరణంద్వారా సాధించాలని సనసంఘ్ వివరణ : సిద్ధాంతప్రణాళిక

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) విజయవాడ, జనవరి 18 :

"వ్యక్తియొక్క స్వప్రేరణను నిలిపివుంచే మానవత్వాన్ని వికసింపచేసుకొనే అవకాశాన్నిచ్చే ఆర్థికవ్యవస్థను మన దేశంలో నెలకొల్పాలి. ఈ లక్ష్యాన్ని వికేంద్రీకృత ఆర్థిక వ్యవస్థ మాత్రమే సాధించగలదు."అని భారతీయ జనసంఘ్ తన సిద్ధాంతి ప్రణాళికా ముసాయిదాలో పేర్కొంది.

విద్యారంగంలో ఇంగ్లీషుకుగల గుత్తాధికారం పోవాలనీ, హిందీబోధనను నిర్బంధం చేయాలనీ, మహాకావేద్యం నిషేధించరాని, బ్యాంకులను జాతీయంచేయడం తగదనీ, నేటి పరిస్థితులకు విబంధవిధానము తగదనీ, నైనా నిస్తరణవిధానాన్ని ఎదుర్కొనేందుకు శాంతి కాముక దేశాలన్నిటి సహకారం అందులో పేర్కొనబడినది. పెట్టుబడిపై ఎవరి అధికారం వుండాలనే విషయంలో పెట్టుబడిదారీ, సామ్యవాద వ్యవస్థలో అభిప్రాయ భేదాలున్నాయికాని పెట్టుబడి కేంద్రీకరణపైనా, దానిపై గుత్తఅధికారంపైనా రెండు వ్యవస్థల అభిప్రాయాలూ సమానంకావడం ఫలితంగా ఈ రెండూ మానవుని నిర్లక్ష్యం చేస్తున్నాయనీ అందువల్ల వ్యక్తియొక్క వ్యక్తిగత ప్రేరణను నిరోధించేదీ, సమాజంలోనిదీ ఇతర వ్యక్తులతో తన సంబంధాలతో మానవత్వాన్ని వికసింపజేసుకొనే అవకాశాన్నిచ్చే ఆర్థికవ్యవస్థను మన దేశంలో వెలకొల్పాలనీ, ఈలక్ష్యాన్ని వికేంద్రీకృత ఆర్థికవ్యవస్థమాత్రమే సాధించగలదనీ భారతీయ జనసంఘ్ తన సిద్ధాంత ప్రణాళికా ముసాయిదాలో పేర్కొంది. ఈముసాయిదాను ఈ నెట్టణంలో ఈనెల 23నుంచి జరిగే జన సంఘ సమావేశం చర్చించి, ఖరారుచేస్తుంది.

ముసాయిదాలో యింకా ఇలావుంది: "సామ్యవాదం ఉద్దేశాలు శ్లాఘనీయమైనవేకాని పరిణామంలో మానవునికి శ్రేయస్కరంగా సరూపించబడలేదు. శాస్త్రీయ సామ్యవాదసిద్ధాంతాన్ని రూపొందించిన మార్క్స్‌చేసిన వ్యక్తి, సమాజముల వివరణ భౌతికవాదంపై ఆధారపడినదికావడంగా ఇది అసంపూర్ణమైనదిగనే కన్పిస్తున్నది. వర్గపోరాటం అన్న ఆధారంనుంచి స్వేచ్ఛతోకూడిన శాశ్వత సహకార భావం అసాధ్యం.

కనిపించు జీవనస్థాయికి హామీ, విద్య, జీవనోపాధికి వని, సామాజికభద్రత వీటిని మనం ప్రాథమికహక్కులుగా స్వీకరించాలి.

ఆర్థిక కేంద్రీకరణను నివారించేందుకు పారిశ్రామికరంగంలోనూ గుత్తఅధికారం లేకుండాలన్న లక్ష్యంతో ఆర్థిక, పారిశ్రామిక విధానాలను రూపొందించాలి. వ్యక్తుల అభివృద్ధిదృష్ట్యాను వ్యక్తిగతయాజమాన్యం, లేదా సహకార యాజమాన్యం ఆధారంగా యంత్రాలతోనడిచే చిన్న తరహాపరిశ్రమలను వెలకొల్పాలి. అయితే కీలకపరిశ్రమలను, ఉత్పత్తి పరిశ్రమలను వికేంద్రీకృత పరిశ్రమలనుంచి మినహాయించి, భారీ పరిశ్రమలుగా నిర్వహించవచ్చు.

### ఏకాత్మ మానవతావాదం

మనవ్యవస్థ కంతటికీ మానవుడు మూలం కావాలి. భౌతిక సంపదలు మానవుని సుఖానికి సాధనాలేకాని లక్ష్యాలు కావు. విభిన్నమైన అభిరుచులుగల మానవుల సందర్భాన్ని ఒకటిగా పరిగణించి, ఒక సగటు మానవుని ఊహించేదిగాని, శరీరం, మనస్సు, బుద్ధి, ఆత్మకలిగి అనేక కోరికలచే ప్రేరితుడై, పురుషార్థ చతుష్టయ శీలుడయిన సంపూర్ణ మానవుని సమగ్ర మానవత్వాన్నికాక, ఏదోఒక అంశను గురించిమాత్రమే ఆలోచించే ఏకవస్తు ఆయినా అసంపూర్ణమైనదే అవుతుంది. మనకు ఆధారం మానవుని ఏకాత్మత. సమస్త ఏకాత్మకు ప్రాతినిధ్యంవహించే శక్తిగల మానవుని ఏకాత్మయే మనకాధారం. మానవతావాదం ఏకాత్మవాదం లేదా ఏకాత్మ మానవతావాదం ఆధారంగా మనం వ్యవస్థను అంతటినీ వికసింపచేయవలసిఉంది.

ఈ వ్యవస్థను ఆచరణలోనికి తెచ్చేందుకు భారత, పాకిస్థాన్‌ల విడిపోటును తొలగించి, ఈ రెంటినీ కలపాలని జనసంఘం కోరుతోంది. ఒకదేశం, ఒకేప్రజ, ఒకేసంస్కృతి, ఒకే జాతి–నీటిని సాధించాలి.

నేడు మన వ్యాయవిభాగం ఆంగ్ల పాంప్రదాయాన్ని అనుసరించి నడుస్తూంది. దీనిని సంస్కరించవలసి ఉంది. న్యాయ, కార్యనిర్వాహక విభాగాలు అన్ని స్థాయిలోను వేర్వేరుగా ఉండాలి.

### అన్నీ జాతీయభాషలే

మనదేశంలో ఆంగ్లభాష ఉపయోగంలో ఉన్నంతకాలం మన దేశప్రజలు, భారతీయ భాషలు పరస్పరం సన్నిహితం కాజాలవు.సభాషలో విదేశాలతో సంబంధాలకు సంబంధించి, కలిపవలసిన సంబంధాలను అనుసరించవలసిన అవసరం లేదు. లక్ష్యాల సాధనను దృష్టిలో పెట్టుకోవాలి. అయితే శత్రువులను, మిత్రులను సరిగా గుర్తించి నడుచుకోవాలి. ప్రపంచం రెండు వర్గాలుగా విడిపోయిందనీ, ఎవరితోనో ఒకరితో కలియాలనీ, లేదా విలంబదేశంగా ఉండాలనీ చెప్పే వాదం పాతబడిపోయింది; నేటి పరిస్థితులకు ఇది తగదు.

పాకిస్థాన్‌పట్ల భారతదేశం ధృఢ వైఖరిని అవలంబించాలి.

"బర్మా భారతదేశానికీ, ఆగ్నేయాసియాకు మాత్రమేకాక, రష్యాసహా కమ్యూనిస్టు దేశాలతో సహా ప్రపంచరాజ్యాలకే కమ్యూనిస్టు చైనా ఆక్రమణగా పరిణమించిందనీ; చైనా నిస్తరణ విధానాన్ని ఎదుర్కొనేందుకు శాంతి కాముక దేశాలన్నిటి సహకారం పొందాలి.

ప్రభుత్వోద్యోగాలలో ప్రవేశం, ప్రమోషన్‌లకు గురించిన అసమానతాభావాల్ని రాజ్యభాష సమస్య మరింత జటిలంఅయింది. ఒక వర్గం హిందీని నేర్చుకొనడంలో వెనకపడితే, ప్రభుత్వోద్యోగులలో చేరడంలేదు, ప్రమోషన్‌లలోను అది వెనుకబడకుండా ప్రభుత్వం జాగ్రత్త వహించాలి. అయితే ఇతరవ్యక్తిగాని, ఒక వర్గంగాని బాధ యొక్క సమాజమైన ప్రకటిమార్గంలో అడ్డంకికారాదు.

ప్రాథమికవిద్య మాతృభాషలోను, మాధ్యమిక, ఉన్నతవిద్యలు ప్రాంతీయభాషలలోను బోధించాలి. హిందీభోధన నిర్బంధం చేయాలి. హిందీ మాట్లాడే విద్యార్థులకు మరో భారతీయభాష జ్ఞానం అవసరం.

'విద్యావిధానాన్ని భారతీయము, అధునాతనము చేయడం జనసంఘ లక్ష్యం.

### ప్రణాళికా రచన

ప్రణాళికారచనకు ఈ దిగువ లక్ష్యాలు ఉండాలి: దేశరక్షణ పటిష్టంగా ఉండడం, అందరికీనీవి, ప్రతికుటుంబానికీ కనిస జీవితావసరాలను తీరుస్తూ దానిస్థాయిని పెంచడం, అంతర్జాతీయ వాణిజ్యాన్ని దృష్టిలో పెట్టుకుంటూ, జాతికి ప్రాతినిధికములైన వినియోగ వస్తువులలోను, ఉత్పత్తి వస్తువులలోనుస్వయం పోషకత్వం సాధించాలి.

వ్యవసాయం, పరిశ్రమలు,వ్యాపారం, సేవలు ఈ నాల్గింటి వికాసమే చక్కని ఆర్థిక వ్యవస్థకు లక్షణం కనుక వీటిని గురించి ప్రత్యేకతీసికోవాలి.

గ్రామజీవనం పెరగాలంటే, ప్రతిగ్రామంలోను స్థానిక భూసారాన వధకాలుండు; దళారి వ్యాపారంతగ్గి, రైతుకు విక్రయసౌకర్యాలు, గిడ్డంగులు పెరగాలి; వీలయినంతవరకు ధనం బదులు ధాన్యంతో క్రయవిక్రయాలు, ఋణ వ్యవహారాలు నడపాలి.

భూమిని స్వయంగా దున్నక, తనజీవనోపాధికి మరోమార్గాన్ని మాచుకునే వ్యక్తులకు భూమిపై హక్కు ఉండకూడదు. లాభపాటికాని కమతాలుకలిగిన రైతులకు పొలాలను కౌలుకు ఇవ్వడానికీ, కౌలుకు తీసికొనడానికీ హక్కు ఉండాలి.

సహకారసేద్యం నడికిరాదు; నేటిస్థానే సేవాసహకారసంఘాలను నెలకొల్పాలి.

బ్యాంకులను జాతీయంచేయడం తగదు. జాతీయకరణవల్ల పెట్టుబడి పెరగకుండా, కేవలం పెట్టుబడి పేర్పాటు, వానిపై యాజమాన్యం మారతాయి. బ్యాంకులను జాతీయం చేయడానికి మారుగా ప్రభుత్వం నడుపుతున్న బ్యాంకుల సంఖ్యను పెంచాలి.

పరిశ్రమల నిర్వహణలోను, లాభాలలోను కార్మికులకి వాటా ఉండాలి. ఉత్పత్తిలో అభివృద్ధి, వినియోగంపై ఆదుపు అవసరం. కార్మికుల, పెట్టుబడిదార్ల ప్రయోజనాలను పరిశ్రమల వికాసంతో పెనవేయాలి.

### విదేశాంగవిధానం

సామ్రాజ్యవాదం, వలసతత్వం ప్రపంచంలో ఉన్నంతవరకు, విభిన్నజాతులమధ్య ఆర్థిక అసమానతత్వం పోసంతరకు,ప్రపంచ యుద్ధానికిగాని, శాంతికిగాని తెందు, మూడు అగ్రరాజ్యాలు కారణంగా ఉన్నంతవరకు, జాతి, రంగుల కారణంగా ఇతరులను నీంచగా చూసే పరిస్థితి ఉన్నంతవరకు మనం విశ్రమించలేము. ఐక్యరాజ్యసమితిలో వేను విధిప్రభుత్వాల ప్రతినిధులు చర్చలు జరుపుతున్నారు. అదే రీతిని ప్రభుత్వం ప్రతినిధులుకాక, వివిధదేశాల ప్రజల ప్రతినిధులు సమావేశమై, జాతులకు మధ్య గల అభాతాన్ని నిర్మూలించడానికి ఒక అంతర్జాతీయ సంస్థను రూపొందించాలి.

ఇతరదేశాలతో సంబంధాలకు సంబంధించి, కలిపవలసిన నిబంధనలను అనుసరించవలసిన అవసరం లేదు. లక్ష్యాల సాధనను దృష్టిలో పెట్టుకోవాలి. అయితే శత్రువులను, మిత్రులను సరిగా గుర్తించి నడుచుకోవాలి. ప్రపంచం రెండు వర్గాలుగా విడిపోయిందనీ, ఎవరితోనో ఒకరితో కలియాలనీ, లేదా విలంబదేశంగా ఉండాలనీ చెప్పే వాదం పాతబడిపోయింది; నేటి పరిస్థితులకు ఇది తగదు.

పాకిస్థాన్‌పట్ల భారతదేశం ధృఢ వైఖరిని అవలంబించాలి.

"బర్మా భారతదేశానికీ, ఆగ్నేయాసియాకు మాత్రమేకాక, రష్యాసహా కమ్యూనిస్టు దేశాలతో సహా ప్రపంచరాజ్యాలకే కమ్యూనిస్టు చైనా ఆక్రమణగా పరిణమించిందనీ; చైనా నిస్తరణ విధానాన్ని ఎదుర్కొనేందుకు శాంతి కాముక దేశాలన్నిటి సహకారం పొందాలి.

ప్రపంచంలోని వివిధదేశాలలో మన సంబంధాలను పెంపొందించుకోవడానికి, విజ్ఞానాన్ని ఇచ్చి పుచ్చుకోవడానికి ఇంగ్లీషు, ఫ్రెంచి మున్నగు భాషలను నేర్చుకోవాలి. నేడు విద్యారంగంలో ఇంగ్లీషుకుగల గుత్త అధికారం పోవాలి.

ప్రభుత్వోద్యోగాలలో ప్రవేశం, ప్రమోషన్‌లకు గురించిన అసమానతాభావాల్ని రాజ్యభాష సమస్య మరింత జటిలంఅయింది. ఒక వర్గం హిందీని నేర్చుకొనడంలో వెనకపడితే, ప్రభుత్వోద్యోగులలో చేరడంలేదు, ప్రమోషన్‌లలోను అది వెనుకబడకుండా ప్రభుత్వం జాగ్రత్త వహించాలి. అయితే ఇతరవ్యక్తిగాని, ఒక వర్గంగాని జాతి యొక్క సమాజమైన ప్రకటిమార్గంలో అడ్డంకికారాదు.

ప్రాథమికవిద్య మాతృభాషలోను, మాధ్యమిక, ఉన్నతవిద్యలు ప్రాంతీయభాషలలోను బోధించాలి. హిందీభోధన నిర్బంధం చేయాలి. హిందీ మాట్లాడే విద్యార్థులకు మరో భారతీయభాష జ్ఞానం అవసరం.

'విద్యావిధానాన్ని భారతీయము, అధునాతనము చేయడం జనసంఘ లక్ష్యం.

### ప్రణాళికా రచన

ప్రణాళికారచనకు ఈ దిగువ లక్ష్యాలు ఉండాలి: దేశరక్షణ పటిష్టంగా ఉండడం, అందరికీనీవి, ప్రతికుటుంబానికీ కనిస జీవితావసరాలను తీరుస్తూ దానిస్థాయిని పెంచడం, అంతర్జాతీయ వాణిజ్యాన్ని దృష్టిలో పెట్టుకుంటూ, జాతికి ప్రాతినిధికములైన వినియోగ వస్తువులలోను, ఉత్పత్తి వస్తువులలోనుస్వయం పోషకత్వం సాధించాలి.

వ్యవసాయం, పరిశ్రమలు,వ్యాపారం, సేవలు ఈ నాల్గింటి వికాసమే చక్కని ఆర్థిక వ్యవస్థకు లక్షణం కనుక వీటిని గురించి ప్రత్యేకతీసికోవాలి.

గ్రామజీవనం పెరగాలంటే, ప్రతిగ్రామంలోను స్థానిక భూసారాన వధకాలుండు; దళారి వ్యాపారంతగ్గి, రైతుకు విక్రయసౌకర్యాలు, గిడ్డంగులు పెరగాలి; వీలయినంతవరకు ధనం బదులు ధాన్యంతో క్రయవిక్రయాలు, ఋణ వ్యవహారాలు నడపాలి.

భూమిని స్వయంగా దున్నక, తనజీవనోపాధికి మరోమార్గాన్ని మాచుకునే వ్యక్తులకు భూమిపై హక్కు ఉండకూడదు. లాభపాటికాని కమతాలుకలిగిన రైతులకు పొలాలను కౌలుకు ఇవ్వడానికీ, కౌలుకు తీసికొనడానికీ హక్కు ఉండాలి.

సహకారసేద్యం నడికిరాదు; నేటిస్థానే సేవాసహకారసంఘాలను నెలకొల్పాలి.

బ్యాంకులను జాతీయంచేయడం తగదు. జాతీయకరణవల్ల పెట్టుబడి పెరగకుండా, కేవలం పెట్టుబడి పేర్పాటు, వానిపై యాజమాన్యం మారతాయి. బ్యాంకులను జాతీయం చేయడానికి మారుగా ప్రభుత్వం నడుపుతున్న బ్యాంకుల సంఖ్యను పెంచాలి.

పరిశ్రమల నిర్వహణలోను, లాభాలలోను కార్మికులకి వాటా ఉండాలి. ఉత్పత్తిలో అభివృద్ధి, వినియోగంపై ఆదుపు అవసరం. కార్మికుల, పెట్టుబడిదార్ల ప్రయోజనాలను పరిశ్రమల వికాసంతో పెనవేయాలి.

### విదేశాంగవిధానం

సామ్రాజ్యవాదం, వలసతత్వం ప్రపంచంలో ఉన్నంతవరకు, విభిన్నజాతులమధ్య ఆర్థిక అసమానతత్వం పోసంతరకు,ప్రపంచ యుద్ధానికిగాని, శాంతికిగాని తెందు, మూడు అగ్రరాజ్యాలు కారణంగా ఉన్నంతవరకు, జాతి, రంగుల కారణంగా ఇతరులను నీంచగా చూసే పరిస్థితి ఉన్నంతవరకు మనం విశ్రమించలేము. ఐక్యరాజ్యసమితిలో వేను విధిప్రభుత్వాల ప్రతినిధులు చర్చలు జరుపుతున్నారు. అదే రీతిని ప్రభుత్వం ప్రతినిధులుకాక, వివిధదేశాల ప్రజల ప్రతినిధులు సమావేశమై, జాతులకు మధ్య గల అభాతాన్ని నిర్మూలించడానికి ఒక అంతర్జాతీయ సంస్థను రూపొందించాలి.

ఇతరదేశాలతో సంబంధాలకు సంబంధించి, కలిపవలసిన నిబంధనలను అనుసరించవలసిన అవసరం లేదు. లక్ష్యాల సాధనను దృష్టిలో పెట్టుకోవాలి. అయితే శత్రువులను, మిత్రులను సరిగా గుర్తించి నడుచుకోవాలి. ప్రపంచం రెండు వర్గాలుగా విడిపోయిందనీ, ఎవరితోనో ఒకరితో కలియాలనీ, లేదా విలంబదేశంగా ఉండాలనీ చెప్పే వాదం పాతబడిపోయింది; నేటి పరిస్థితులకు ఇది తగదు.

పాకిస్థాన్‌పట్ల భారతదేశం ధృఢ వైఖరిని అవలంబించాలి.

"బర్మా భారతదేశానికీ, ఆగ్నేయాసియాకు మాత్రమేకాక, రష్యాసహా కమ్యూనిస్టు దేశాలతో సహా ప్రపంచరాజ్యాలకే కమ్యూనిస్టు చైనా ఆక్రమణగా పరిణమించిందనీ; చైనా నిస్తరణ విధానాన్ని ఎదుర్కొనేందుకు శాంతి కాముక దేశాలన్నిటి సహకారం పొందాలి.

ప్రపంచంలోని వివిధదేశాలలో మన సంబంధాలను పెంపొందించుకోవడానికి, విజ్ఞానాన్ని ఇచ్చి పుచ్చుకోవడానికి ఇంగ్లీషు, ఫ్రెంచి మున్నగు భాషలను నేర్చుకోవాలి. నేడు విద్యారంగంలో ఇంగ్లీషుకుగల గుత్త అధికారం పోవాలి.

ప్రభుత్వోద్యోగాలలో ప్రవేశం, ప్రమోషన్‌లకు గురించిన అసమానతాభావాల్ని రాజ్యభాష సమస్య మరింత జటిలంఅయింది. ఒక వర్గం హిందీని నేర్చుకొనడంలో వెనకపడితే, ప్రభుత్వోద్యోగులలో చేరడంలేదు, ప్రమోషన్‌లలోను అది వెనుకబడకుండా ప్రభుత్వం జాగ్రత్త వహించాలి. అయితే ఇతరవ్యక్తిగాని, ఒక వర్గంగాని జాతి యొక్క సమాజమైన ప్రకటిమార్గంలో అడ్డంకికారాదు.

ప్రాథమికవిద్య మాతృభాషలోను, మాధ్యమిక, ఉన్నతవిద్యలు ప్రాంతీయభాషలలోను బోధించాలి. హిందీభోధన నిర్బంధం చేయాలి. హిందీ మాట్లాడే విద్యార్థులకు మరో భారతీయభాష జ్ఞానం అవసరం.

'విద్యావిధానాన్ని భారతీయము, అధునాతనము చేయడం జనసంఘ లక్ష్యం.

### ప్రణాళికా రచన

ప్రణాళికారచనకు ఈ దిగువ లక్ష్యాలు ఉండాలి: దేశరక్షణ పటిష్టంగా ఉండడం, అందరికీనీవి, ప్రతికుటుంబానికీ కనిస జీవితావసరాలను తీరుస్తూ దానిస్థాయిని పెంచడం, అంతర్జాతీయ వాణిజ్యాన్ని దృష్టిలో పెట్టుకుంటూ, జాతికి ప్రాతినిధికములైన వినియోగ వస్తువులలోను, ఉత్పత్తి వస్తువులలోనుస్వయం పోషకత్వం సాధించాలి.

వ్యవసాయం, పరిశ్రమలు,వ్యాపారం, సేవలు ఈ నాల్గింటి వికాసమే చక్కని ఆర్థిక వ్యవస్థకు లక్షణం కనుక వీటిని గురించి ప్రత్యేకతీసికోవాలి.

గ్రామజీవనం పెరగాలంటే, ప్రతిగ్రామంలోను స్థానిక భూసారాన వధకాలుండు; దళారి వ్యాపారంతగ్గి, రైతుకు విక్రయసౌకర్యాలు, గిడ్డంగులు పెరగాలి; వీలయినంతవరకు ధనం బదులు ధాన్యంతో క్రయవిక్రయాలు, ఋణ వ్యవహారాలు నడపాలి.

భూమిని స్వయంగా దున్నక, తనజీవనోపాధికి మరోమార్గాన్ని మాచుకునే వ్యక్తులకు భూమిపై హక్కు ఉండకూడదు. లాభపాటికాని కమతాలుకలిగిన రైతులకు పొలాలను కౌలుకు ఇవ్వడానికీ, కౌలుకు తీసికొనడానికీ హక్కు ఉండాలి.

సహకారసేద్యం నడికిరాదు; నేటిస్థానే సేవాసహకారసంఘాలను నెలకొల్పాలి.

బ్యాంకులను జాతీయంచేయడం తగదు. జాతీయకరణవల్ల పెట్టుబడి పెరగకుండా, కేవలం పెట్టుబడి పేర్పాటు, వానిపై యాజమాన్యం మారతాయి. బ్యాంకులను జాతీయం చేయడానికి మారుగా ప్రభుత్వం నడుపుతున్న బ్యాంకుల సంఖ్యను పెంచాలి.

పరిశ్రమల నిర్వహణలోను, లాభాలలోను కార్మికులకి వాటా ఉండాలి. ఉత్పత్తిలో అభివృద్ధి, వినియోగంపై ఆదుపు అవసరం. కార్మికుల, పెట్టుబడిదార్ల ప్రయోజనాలను పరిశ్రమల వికాసంతో పెనవేయాలి.

### విదేశాంగవిధానం

సామ్రాజ్యవాదం, వలసతత్వం ప్రపంచంలో ఉన్నంతవరకు, విభిన్నజాతులమధ్య ఆర్థిక అసమానతత్వం పోసంతరకు,ప్రపంచ యుద్ధానికిగాని, శాంతికిగాని తెందు, మూడు అగ్రరాజ్యాలు కారణంగా ఉన్నంతవరకు, జాతి, రంగుల కారణంగా ఇతరులను నీంచగా చూసే పరిస్థితి ఉన్నంతవరకు మనం విశ్రమించలేము. ఐక్యరాజ్యసమితిలో వేను విధిప్రభుత్వాల ప్రతినిధులు చర్చలు జరుపుతున్నారు. అదే రీతిని ప్రభుత్వం ప్రతినిధులుకాక, వివిధదేశాల ప్రజల ప్రతినిధులు సమావేశమై, జాతులకు మధ్య గల అభాతాన్ని నిర్మూలించడానికి ఒక అంతర్జాతీయ సంస్థను రూపొందించాలి.

ఇతరదేశాలతో సంబంధాలకు సంబంధించి, కలిపవలసిన నిబంధనలను అనుసరించవలసిన అవసరం లేదు. లక్ష్యాల సాధనను దృష్టిలో పెట్టుకోవాలి. అయితే శత్రువులను, మిత్రులను సరిగా గుర్తించి నడుచుకోవాలి. ప్రపంచం రెండు వర్గాలుగా విడిపోయిందనీ, ఎవరితోనో ఒకరితో కలియాలనీ, లేదా విలంబదేశంగా ఉండాలనీ చెప్పే వాదం పాతబడిపోయింది; నేటి పరిస్థితులకు ఇది తగదు.

పాకిస్థాన్‌పట్ల భారతదేశం ధృఢ వైఖరిని అవలంబించాలి.

"బర్మా భారతదేశానికీ, ఆగ్నేయాసియాకు మాత్రమేకాక, రష్యాసహా కమ్యూనిస్టు దేశాలతో సహా ప్రపంచరాజ్యాలకే కమ్యూనిస్టు చైనా ఆక్రమణగా పరిణమించిందనీ; చైనా నిస్తరణ విధానాన్ని ఎదుర్కొనేందుకు శాంతి కాముక దేశాలన్నిటి సహకారం పొందాలి.

ప్రపంచంలోని వివిధదేశాలలో మన సంబంధాలను పెంపొందించుకోవడానికి, విజ్ఞానాన్ని ఇచ్చి పుచ్చుకోవడానికి ఇంగ్లీషు, ఫ్రెంచి మున్నగు భాషలను నేర్చుకోవాలి. నేడు విద్యారంగంలో ఇంగ్లీషుకుగల గుత్త అధికారం పోవాలి.

ప్రభుత్వోద్యోగాలలో ప్రవేశం, ప్రమోషన్‌లకు గురించిన అసమానతాభావాల్ని రాజ్యభాష సమస్య మరింత జటిలంఅయింది. ఒక వర

# 112 కోట్ల గజాల వస్త్రం ఉత్పత్తి

## 4-వ ప్రణాళికలో లక్ష్యంగా పెట్టుకోవాలని మనూభాయ్

అహ్మదాబాద్, జనవరి 15: నాల్గవ ప్రణాళికా కాలంలో 112 కోట్ల గజాల వస్త్రాన్ని ఉత్పత్తి చేయటం లక్ష్యంగా పెట్టుకోవాలని కేంద్ర వాణిజ్య మంత్రి మనూభాయ్ షా అన్నారు. ఇది అమెరికా వస్త్రోత్పత్తికి సమం.

దేశంలో వస్త్రం అవసరాలు పెరుగుతూ వుండటంవల్ల ఇది అవసరమనీ, ఖాదీ, చేనేత, మరమగ్గాలచేత, మిల్లు—ఈ నాలుగు రంగాలలోనూ ఉత్పత్తిని క్రమంగా సమన్వయించి ఈ లక్ష్యాన్ని సాధించాలనీ ఆయన అన్నారు.

జవుళిమిల్లులవారు ప్రతి కొనుగోలులోనూ, వస్త్ర వ్యాపారంలోనూ నైతిక బాధ్యతనూ, నిగ్రహాన్ని చూపటం అవసరమని ఆయన హెచ్చరించారు.

# కాశీలో ఎస్.ఎస్.పి. మహాసభ

బెంగుళూర్, జనవరి 17: సంయుక్త సోషలిస్టుపార్టీ సమావేశం యీ వేళాఖరున హరణహళిలో జరుగుతుందనీ, పార్టీ ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను, ఆంతరంగిక వివాదాలను యీ సమావేశం చర్చిస్తుందనీ పార్లమెంటు ఎస్. ఎస్. డి. నాయకుడు శ్రీ మధూ లిమాయే నేడిక్కడ తెలియజేశారు.

సోషలిస్టు, ప్రజాసోషలిస్టుపార్టీల ఏకీకరణ అనంతరం యిలాంటి సమావేశం జరగటం యిదే ప్రథమం. వ్యవస్థాపక మహాసభగా పేర్కొంటున్న యీ సమావేశానికి సుమారు మూడువేలమంది ప్రతినిధులు పాల్గొంటారని ఆశిస్తున్నారు.

పార్టీలో విలీకలను గురించి ప్రచారం అవుతున్న వార్తలను శ్రీ లిమాయే ఖండించారు. విలీక లేదా నేర్పాటుకు ఏ విధమైన అవకాశమూ లేదన్నారు.

# ఉస్మానియా యూనివర్సిటీలో కొత్త కోర్సుల నిర్వహణ

## మొత్తం రు 460 లక్షల ఖర్చుకు గ్రాంట్లసంఘానికి ప్రతిపాదనలు: డి. ఎస్. రెడ్డి నివేదిక

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జనవరి 16: ఇప్పుడున్న కోర్సులు స్థిరపరచడానికీ, కొత్త వి ప్రారంభించడానికి సుమారు రు. 460 లక్షలు ఖర్చుకాగల ప్రతిపాదనలను ఉస్మానియా విశ్వవిద్యాలయం గ్రాంట్ల సంఘానికి సమర్పించింది.

ఈ విషయం విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులు శ్రీ డి. ఎస్. రెడ్డి నేడు స్వాతంత్ర్య సంవత్సరంగా సమర్పించిన నివేదికలో వెల్లడించారు. రెండు కళాశాలలు సాయంకాలపు తరగతులను నిర్వహిస్తున్నవని, ఇతర కళాశాలలు కూడా వీటిని అనుసరించగలవని ఆశిస్తున్నట్లు తెలిపారు. నగరంలోని కళాశాలల్లో రద్దీ ఎక్కువవుతున్నదనడంగా ఒక్క కళాశాలకూడా ఏర్పాటుకాలేదని వివరించారు. (ప్రభుత్వం ఆర్ట్సు—సైన్సు కళాశాల నొకదానిని ప్రారంభించాలని కోరారు. ఇంకా ఇలా వున్నదిః

"నేడుకు విద్యార్థుల ప్రవేశంలో 26821. ఈ ఏడాది 30034. బాలికల సంఖ్య 4829 నుంచి 5290 వరకు పెరిగింది. విశ్వవిద్యాలయం, దానికి సంబంధించిన కళాశాలల్లో 12212 మంది, మిగతావారు అనుబంధ కళాశాలల్లోను చేరారు. విదేశీవిద్యార్థుల సంఖ్య 26 నుంచి 28 కి పెరిగింది. ఒక్క ఆస్ట్రేలియా మినహా అన్ని ఖండాల నుంచి వచ్చారు.

"విద్యార్థులు విశ్వవిద్యాలయ పరీక్షలలో ఉత్తీర్ణులవుతున్న తీరు ప్రశస్తికరంగానే వున్నది. అయితే క్రింది స్థాయిలో తృప్తికరంగాలేదు. ఈ ఏడాది డిగ్రీలు పుచ్చుకున్న వారి సంఖ్య 3004. పోస్టు గ్రాడ్యుయేట్ డిగ్రీలు 530 మందికి లభించాయి."

"వైద్యంలో మాస్టర్సుకోర్సు, క్షయ వ్యాధిలో డిప్లొమాకోర్సు, వ్రణ శోథ పెట్టబడినవి. టెక్నాలజీలో కెమికల్ ఫార్మస్యూటికల్స్ విషయంలోకూడా మాస్టర్సు కోర్సు పెట్టాలని నిర్ణయించాం. ఫార్మసీలో బ్యాచెలర్సుకోర్సు ఏర్పాటవుతుంది."

"హైదరాబాద్‌లోని డిఫెన్స్ ఎలెక్ట్రానిక్ రిసెర్చి లేబొరేటరీ, వ్యాధినిరోధక విషయాల పరిశోధనాసంస్థ—రెండూ పరిశోధనా సంస్థలుగా గుర్తింపబడినవి."

"రాష్ట్రప్రభుత్వ గ్రాంటు రు. 25 లక్షలనుంచి రు. 22 లక్షలకు తగ్గించబడింది. అయితే ఇది పునరుద్ధరించబడగలదని ఆశిస్తున్నాము."

# పెట్టుబడులపై మనూభాయ్‌షా వ్యాఖ్య

అహ్మదాబాద్, జనవరి 16: చతుర్థ ప్రణాళికకు అదనంగా కావలసిన 3000కోట్ల రూపాయలలో 2250 కోట్ల రూపాయలు ఆదాయవృద్ధి ద్వారానే లభించగలదని, మిగిలిన 750 కోట్లు కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు భరించగలుగుతాయని కేంద్ర వాణిజ్య మంత్రి శ్రీ మనూభాయ్‌షా నేడిక్కడ ఒక సమావేశంలో పేర్కొన్నారు.

వస్త్రుల ఎగుమతుల అరికట్టడానికి తీసుకొంటున్న కఠిన చర్యలవల్ల రాబడి హెచ్చగలదన్న విషయంకూడా గమనార్హమని చెప్పారు.

# 'రష్యా నాయకు'ల అమెరికా పర్యటన

## సోవియట్ ఉద్యోగులతో అధ్యక్షుడు జాన్సన్ చర్చలు

ఆస్టిన్ (టెక్సాస్), జనవరి 17: సోవియట్‌నాయకులు అమెరికా దర్శించాలని జనవరి 4 న తానుచేసిన సూచనను గురించి కొందరు సోవియట్ ఉద్యోగులతో చర్చలు జరిపినట్లు అధ్యక్షుడు జాన్సన్ నేడిక్కడ ధృవపరిచారు.

# శాసన సభలు, న్యాయస్థానాల మధ్య వివాదం శ్రేయస్కరంకాదు

## వెంటనే పరిష్కారం అవసరమని గొట్టిపాటి బ్రహ్మయ్య సలహా

హైదరాబాద్, జనవరి 17: "శాసన సభల, న్యాయస్థానాల మధ్య హక్కుల ఆధిక్యతకోసము వాదవివాదాలు మన భారతదేశానికి లాభదాయకముకాదునరికదా ఇంకా నష్టదాయకమే అవుతుంది. ప్రభుత్వ అంగాలైన ఈ రెండు పరస్పరం గౌరవభావముతో దేశములో న్యాయం, సత్యం, ధర్మం దృఢతరముగా పాదుకొని పరిపాలన సుగమముగా, సాఫీగా జరుగుటకు తోడ్పడాలి" అని ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్ అధ్యక్షుడు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య బొంబాయిలో జరిగిన శాసన సభల, శాసన పరిషత్‌ల అధ్యక్షుల సమావేశములో పాల్గొని వచ్చిన అనంతరం చెప్పారు.

రాష్ట్ర శాసనపరిషత్ అధ్యక్షులు నిన్న బొంబాయినుంచి ఇక్కడికి వచ్చారు.

ఆయన ఇంకా ఇలా అన్నారు: "భారత రాజ్యాంగం చట్టము అందరికీ శిరోధార్యము. ఆచట్టం సూత్రములను నిర్వచించుకొనుటలో రాజ్యాంగ చట్టనిర్మాతలు రచనాసందర్భములో ఆ సమావేశములో వెలువరించిన ఉపన్యాసాలను మాత్రకగా భావించి వ్యాఖ్యానించుకోలేనే గాని శాసనసభలు గాని, న్యాయ అధ్యక్షులు గాని తమ భావములకు అనుగుణముగా భాష్యములను మాత్రకకు భిన్నంగా ఇవ్వరాదు. ఈ భావంతోనే బొంబాయిలో చర్చలు జరిగినవి. జరిగిన చర్చలు, తీర్మానాలు ఈ సమస్యా పరిష్కారానికి తోడ్పడగలవని బావిస్తున్నాను. న్యాయస్థాన అధ్యక్షుల భావాలు, శాసనసభల అధ్యక్షుల అభిప్రాయాలు ఇప్పుడు అనేకద్దిముగా వెల్లడి అయినవి. కేంద్ర ప్రభుత్వము ఇంకాముందు ఎట్టిజాగునుచేయక ఒక పరిష్కారమును రూపొందించుటకు ముందుకు వచ్చుట అత్యవసరం. ఏ మాత్రం ఆలస్యం చేయుట క్షంతవ్యము కాదు."

### లొందరపాటు తగదని చాగ్లా హితవు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జనవరి 16: శాసనసభ-న్యాయస్థానాలు, నిజ హక్కులు, అధికారాల విషయంలో పార్లమెంటుగాని న్యాయశాఖవారు గాని ప్రజలు గాని తొందరపాటు పనులుజరగరాదని, ఇవన్నీ చాలా శీఘ్రమయినవి గనుక ప్రశాంతంగా ఆగ్రహావేశాలకు తావివ్వకుండా తేల్చుకోవాలని కేంద్ర విద్యామంత్రి శ్రీ ఎం. సి. చాగ్లా నేడు సలహానిచ్చారు.

విలేకరుల ప్రశ్నలకు జవాబిస్తూ "కేంద్ర మంత్రివర్గం దీన్నిగురించి ఆలోచిస్తూనే వున్నది. సభ్యులకు అభిప్రాయాలు కూడ వెల్లడయినవి. వీనుక ఇక త్వరలోనే రగు నిర్ణయం జరుగవచ్చు. నా అభిప్రాయం మటుకు రాజ్యాంగం గురించి శాసనాలుగురించి సుప్రీంకోర్టు వెల్లడించిన భావాలే ఆమోదకరమనే. అదేధోరణి. పార్లమెంటు రాజ్యాంగాన్ని సవరించవచ్చు. ఎలాయినా సుప్రీంకోర్టు అభిప్రాయంలో ఏకీభవించకపోనూచ్చు. అయినా ఈ స్థితిలో నేను ఇంతకంటె ఎక్కువ వ్యాఖ్యానం చేయలేను." అని వివరించారు.

# ఒరిస్సా మంత్రివర్గం రాజీనామాఇవ్వదట

## పి. సి. సి. అధ్యక్షుని అభిప్రాయం

(స్వకీయ విలేఖరి)

భువనేశ్వర్, జనవరి 17: శ్రీ బిరేన్ మిత్రా మంత్రివర్గము రాజీనామాచేసే సమస్యేఉత్పన్నమవదని ఒరిస్సా కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ విజయ్‌కుమార్ పాణి 'ఆంధ్రపత్రిక' విలేఖరికి ఇచ్చిన ఇంటర్వ్యూలో చెప్పారు.

గత సంవత్సరము జులాయిలో ప్రధాన మంత్రి శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి పత్రికా విలేకరులతో గోష్ఠి జరిపిన తరువాత శ్రీ బిరేన్‌మిత్రా మంత్రివర్గం రాజీనామా తథ్యమని పత్రికలలో ఊహాగానాలు వెలువడినవి. కాని అందుకు సూచనలేమీ యిక్కడ కన్పించడములేదు.

పి. టి. ఐ. విలేకరి యిత్రాన్నున్నారు.

ఒరిస్సా ముఖ్యమంత్రి శ్రీ బిరేన్‌మిత్రా నిన్న ప్రధానమంత్రి శ్రీ శాస్త్రికి తమ నివేదికను పంపారని అభిజ్ఞవర్గాలవారు చెప్పారు.

శ్రీ మిత్రాపై చేయబడిన ఆరోపణలగూర్చి కేంద్ర మంత్రివర్గం ఉపసంఘం కొన్ని విషయాలను తేల్చింది. ఆ విషయాలపై శ్రీ మిత్రా తమ నివేదికను పంపారు,

# నెల్లూరులో 56 చౌక దుకాణాల మూసివేత

## 4 రోజులు బియ్యం దొరకక ప్రజల అగచాట్లు; సట్టా వ్యాపారుల దుర్ణయాలు

నెల్లూరు, జనవరి 17: నెల్లూరులో బియ్యం సప్లయిచేయని ఫలితంగా 56 చౌక ధర దుకాణాలు పెయిర్‌ప్రైజ్ షాపులు మూతపడ్డాయి రోజు వారీ అవసరాలకు గూడా బియ్యం దొరకక వేలాది ప్రజలు సంచులు పుచ్చుకొని ఏఏ విధుల్లో తిరుగుతున్నారు. పట్టణంలో యీ విషమ పరిస్థితి ఏర్పడి నాలుగురోజులైంది.

ప్రభుత్వం కొత్తగా ప్రకటించిన కంట్రోలు ఉత్తర్వుల మూలంగా సట్టా వ్యాపారస్థులు తగబడి పాతమొలకొలుకులధాన్యాన్ని పుట్టీరు 530-540 దాకా పెట్టి కొంటున్నారు. ఈ మాసాంతానికి వస్తున్న కొత్త మొలకుల బియ్యంలో కలిపి అమ్మటానికి వీరు అంత ధర పెడుతున్నారు. కనిపిస్తుంది.

మిల్లర్లు హ్యాండ్లింగ్ ఏజంటు ఉత్పత్తిదారుల నుంచి సరుకు బట్టాడా కాకముందే వారితో ఒప్పందాలు కుదుర్చుకుంటున్నారు. ఈ ధరలు పుట్టీరు 425 దాకా పలుకుతున్నవి. ఇది కంట్రోలు ధరలకంటె రు 30 దాకా అధికం (నెల్లూరు పుట్టికి 860 కిలోలు) దొంగ వ్యాపారం బ్లాక్ మార్కెట్ పూర్తిగా విజృంభించింది. ప్రస్తుతఈ పరిస్థితిని ఉపయోగించుకొని పట్టా వ్యాపారస్థులు, ధాన్యము బియ్యపు వ్యాపారంలో ప్రవేశించి వివరీతమైన లాభాలు గుంజుతున్నారు.

జిల్లాలోకి దిగుమతి అవుతున్న అక్కుళ్ళ లాంటి ముతక రకాలు కిలో 75 పైసలంటున అమ్ముతున్నారు. అక్కుళ్ళ కంట్రోలు ధర 67 పైసలు స్థానికంగా సందే నెల్లూరు మొలకొలుకులు కిలో 1'25 పైసలు అమ్ముతున్నవి. ఈధర యింకా పెరుగుతుందని అనుకుంటున్నారు.

14, 15, 16 తేదీలలో, అనగా పండుగ దినాలలో చౌకదుకాణాలలో బియ్యం దొరకలేదు. మామూలు బియ్యంకూడా దొరకనందున దాదాపు 10 వేలమందికి పట్టణ ప్రజలు కష్టపడవలసి వచ్చింది.

నెల్లూరుజిల్లా బాగా పరిపంట పండించే జిల్లా అయినా, నెల్లూరు పట్టణంలోనే సరిపడా బియ్యం లభించకపోవడం చాలా అవమానకరం. (స్వ. వి.)

# సాయుధ బలాల దుస్తుల ఉత్పత్తి

## మూడురెట్లు వృద్ధి

న్యూఢిల్లీ, జనవరి 17: షాజహాన్‌పూర్ వద్ద గల సాయుధబలాల దుస్తులఫ్యాక్టరీ, ఉత్పత్తి, దైనందండయాత్ర తరువాత మూడురెట్లు పెరిగింది.

ఉత్పత్తులలాకు వాడబడిన మంచు నిరోధక దుస్తులనుగూడా ఉత్పత్తిచేసే షాజహాన్‌పూర్ ఫ్యాక్టరీ, దేశంలోని దుస్తుల తయారీ పరిశ్రమగాలన్నిటికంటె పెద్దది.

# సాయుధ బలాల దుస్తుల ఉత్పత్తి

## జిల్లాకాంగ్రెస్ అధ్యక్షుని రాయబారం

ఇదిలాఉండగా జిల్లాకాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ ఎన్. చంద్రశేఖరరెడ్డి, శ్రీ ఆర్. భక్తవత్సల రెడ్డి ఇంకా పలువురు జిల్లాకాంగ్రెస్ నాయకులు, అధికారులను కలుసుకొని ప్రజలు, యజమానుల సమస్యలను అవగాహనచేసుకొన్నారు. (స్వ. వి.)

ఆయితే వారు యూనిఫాయిస్‌లో తమ నిస్సహాయతను వ్యక్తంచేసినట్లు తెలుస్తున్నది.

ఇటీవల కైరోలో జరిగిన అరబ్ దేశాల ప్రధానుల రహస్య సమావేశచిత్రం ఈ సమావేశానికి పాలస్తీనా ప్రతినిధి, 13 గురు ప్రధానులు హాజరయ్యారు. (యు. పి. ఐ)

# రసాయనిక ఎరువులపై ప్రభుత్వ విధానంలో మార్పులు

## ఆర్థికపరిశోధనాసంస్థ అధ్యయనబృందంసిఫార్సులు

న్యూఢిల్లీ, జనవరి 17: దేశంలోని వ్యవసాయదారులు ఇతోధికంగా రసాయనిక ఎరువులు వినియోగించేలా ప్రోత్సహించే నిమిత్తం వాటి ధరలు, పంపిణీ నదుపాయాల విషయంలో ప్రభుత్వ విధానం మార్పుచెందడం అవసరమని ఆర్థిక పరిశోధనా సంస్థ పరిశీలక బృందం సిఫారుచేసింది.

ఈ సిఫార్సును ప్రకటిస్తూ రానున్న పది సంవత్సరాల కాలంలో ఆహారోత్పత్తిని పెంపొందించడం జరగిన పక్షంలో, కొందరు నిపుణులు అంచనావేసినట్టుగా 1970 అనంతరం తీవ్ర క్షామపరిస్థితులనుండి దేశం తప్పుకొనజాలదని సంస్థ డైరెక్టర్ శ్రీ పి. యస్. లోకనాథన్ అన్నారు.

వ్యవసాయోత్పత్తి పెంపొందించడానికి ఇతోధికంగా రసాయనిక ఎరువుల వాడకమే సత్వర మార్గమని ఆయన అన్నారు.

వ్యవసాయ యోగ్యమైన భూమి పరిమితంగానే కలిగివున్న దేశాల అనుభవంవల్ల ఈ విషయం వ్యక్తపడిన దని ఆయన అన్నారు. అత్యధిక జనసాంద్రతకల జపాన్, బ్రిటన్ వంటివి పశ్చిమ యూరప్‌రాజ్యాలు ఇతోధికంగా రసాయనిక ఎరువులను వాడుకచేయటం ద్వారానే అధిక జనాభా, పరిమితమైన భూసంపత్తి మొదలైన సమస్యలను పరిష్కరించుకో గలిగాయని ఆయన వివరించారు.

సంవత్సరానికి కోటి పదిలక్షలవంతున పెరుగుతున్న జనాభాకు ఆహారంసమకూర్చడం ఇప్పటి కొరతను తొలగించడం అధికంగా ఎరువుల వాడకంద్వారానే సాధ్యమని ఆయన అన్నారు.

రసాయనిక ఎరువుల వాడకంలో నాలుగవ ప్రణాళిక లక్ష్యసాధనకు, ఇప్పటి వాడకాన్ని పదురెట్లు అధికం చేయవలసి ఉంటుందని, అదనంగావాడే ఎరువులవల్ల ప్రతిటన్నుకు పదిటన్నులవంతున ధాన్యోత్పత్తి సాధ్యపడగలదని ఆయన అన్నారు.

అధిక ధరలు, బుణసదుపాయాలు సరిపడినంతగా లేకపోవడం, పంపిణీ అమ్మకంఏర్పాట్లలోని లోపాలు రసాయనిక ఎరువుల వాడకం పెంపొందడానికి అనరోధాలుగా పరిణమించాయని పరిశీలక బృందం నిర్ధారణ చేసినట్టు ఆయన పేర్కొన్నారు.

# శాసనసభ బడ్జెట్ సమావేశం

హైదరాబాద్, జనవరి 17: ఆంధ్రప్రదేశ్ శాసనసభ బడ్జెట్ సమావేశము ఫిబ్రవరి చివరి వారంలో ప్రారంభముగా నున్నవని తెలిస్తోంది. 1965-66 బడ్జెట్ ప్రతిపాదనలు ప్రస్తుతము పరిశీలనలో వున్నాయి.

నాల్గవ ప్రణాళికాకాలంలో యాత్రాభివృద్ధి నిమిత్తము రు 50 లక్షలు ఖర్చుచేయనున్నట్లు నేడు మంత్రివర్గ సమావేశంతరము ప్రభుత్వ ప్రతినిధి ఒకరు తెలియజేశారు.

ఈ మొత్తమును హోటళ్ల నిర్మాణం, నిర్వహణ, సర్క్యూట్‌భవనాలు, విశ్రాంతి గృహాల నిర్మాణములకు, మోటారులాంచీలు, బోట్లు మొదలైనవాటిని ఖరీదుచేయడానికి వినియోగిస్తారు. ఇందునిమిత్తము రాష్ట్రంలో వివిధ స్థలాలను ఎన్నికచేశారు.

# "ఏ" విటమిన్ ద్వారా అంధత్వ నివారణ

లండన్, జనవరి 16: ఆహారం తగినంత లేకపోవడంవల్ల, పాలలో "ఏ" విటమిన్ వాలినంత లేకపోవడం అంధత్వానికి ఒక కారణమని, "ఏ" విటమిన్‌ను పుష్కలంగా సమకూర్చడంద్వారా అంధత్వ నివారణకు అవియాలో పెద్దపెట్టున కృషిజరగనమన్నామని లండన్‌లోని కామన్‌వెల్త్ అంధుల సహాయ సంస్థ డైరెక్టర్ శ్రీ జాన్‌విల్సన్ తెలియజేశారు;

ప్రపంచంలోకెల్లా కామన్‌వెల్త్ రాజ్యాలు అంధులకు పునరావాసకృషిలో ముందంజ వేస్తున్నప్పటికీ మొత్తంమీద పరిస్థితి నిరాశాజనకమన్నారు.

భారత్‌లో 40 లక్షలమంది అంధులు వున్నారని, కామన్‌వెల్త్‌లో 5 లక్షలమంది అంధులలలో 50 శాతం కన్నా మాత్రం స్కూలుకు వెళ్లుచున్నారన్నారు.

# పారిశ్రామిక వేత్తలకు శిక్షణ తరగతులు

## మార్చిలో కాకినాడపద్ద ప్రారంభం

వెల్లూరు, జనవరి 17: కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన లఘు పరిశ్రమల విస్తరణ శిక్షణకేంద్రం, పారిశ్రామికవేత్తల ఉపయోగార్థం పారిశ్రామిక యాజమాన్యము, ప్రాంతీయ అభివృద్ధి ఈ రెండు శిక్షయాల పై శిక్షణ తరగతులు నిర్వహించ బోతున్నది.

ఈ ప్రథమంగ యీ శిక్షణ తరగతులు మార్చిలో ప్రారంభం అవుతాయనీ. యీ తరగతులు నిర్వహణకు, తూర్పుగోదావరి జిల్లాలో కాకినాడ, మద్రాసు రాష్ట్రంలో వెల్లూరు ఉత్తర ఆర్కాట్‌జిల్లాలోనూ రాష్ట్రంలో ఆ కోలా నిర్ణయించ బడ్డాయనీ శిక్షణకేంద్రం డిప్యూటీ డైరెక్టరు శ్రీ సన్ కర్ణి వెల్లడించారు.

# 30 మంది బందిపోటు దొంగల అరెస్టు

## ఆయుధ కార్ఖానా స్వాధీనం

జబల్‌పూర్, జనవరి 17: మధ్యప్రదేశ్ పోలీసులు నిన్న 30 మంది బందిపోటు ముఠాను అరెస్టు చేశారు, జబల్‌పూర్‌జిల్లాలో పాటన్‌తాలూకానుంచి సుమారు 40 మైళ్ల దూరంలోఉన్న సెల్వారా అనే గ్రామంవద్ద 'బందిపోట్లు' ఆయుధాలు తయారుచేయటానికి ఉపయోగిస్తున్న ఒక కార్ఖానాసుగూడా పోలీసులు గాలించి పట్టుకున్నారు.

పది నాటుతుపాకులు, ఈ కార్ఖానాలో తయారుచేయబడ్డట్లు అనుమానంగా ఉన్న రెండు పిస్టళ్లు బోలెడంత మందుగూడా పోలీసులకు చిక్కినట్లు యిక్కడికి అందిన అధికారవార్తలనుబట్టి తెలియవచ్చింది.

ముఠానాయకుడు భగవత్‌గోండ్, కార్ఖానా కమ్మరిగూడా పట్టుబడ్డారు.

# జైలుశిక్షతో దైవభక్తి పెరిగిన కమ్యూనిస్టు

జమ్ము, జనవరి 17: నాలుగేండ్ల జైలు జీవితంలో కమ్యూనిజం స్మరణమాని ఆధ్యాత్మికచింతన ప్రారంభమయిన ఒక పెకింగ్‌బంజు కథ ఇప్పుడు తెలియవచ్చింది.

రాజా మోహన్‌సింగ్ నాలుగేండ్ల క్రితం టికెట్‌నుంచి తిరిగిరాగానే లడఖ్‌లో అరెస్టయాడు. ఇతను అంతకుముందు చైనాలో విధ్వంసకార్యల సాగింపులో బాగా శిక్షణపొందివున్నాడు. పెక్కుసంవత్సరాలు అక్కడే వున్నాడు. ఇతనిని గవర్నరుమీద విడుదల చేశారు. కాని మూడు రోజులకే మళ్లీ అరెస్టయాడు. ప్రస్తుతం ఇక్కడి జైలులోవున్నాడు. రోజూ వేదమంత్రపఠనం, గీతాపారాయణ, రామాయణపఠనం సాగిస్తున్నాడు. భారత్ నల్లవిధేయుడుగా వుంటానని వాగ్దానం చేస్తూ దేశీయాంగమంత్రి శ్రీనందాకు ఒక లేఖ కూడా వ్రాశాడు.

—నాపెస్)

# వైద్యులకు రిఫ్రెషర్ కోర్సుల అవశ్యకత

## కె. ఎస్. రావు సూచన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జనవరి విశ్వవిద్యాలయ విద్యాభ్యాసం ముగిసుకున్న పిదప వైద్య వృత్తిలో చేరినవారికి రిఫ్రెషర్‌కోర్సులు నిర్వహించడం చాలా ముఖ్యమని భారత ప్రభుత్వ ఆరోగ్యశాఖ డైరెక్టరు—జనరల్ శ్రీ కె. ఎస్. రావు నేడు సూచించారు. కొన్నాళ్లక్రితం ఇక్కడ ఇందువిషయం ఏర్పాటయిన కళాశాల ఆ లక్ష్యాలను సాధిస్తున్నదన్నారు.

భారతీయ వైద్యసంఘం హాలులో ఏర్పాటయిన విందు అనంతరం శ్రీ కె. ఎస్. రావు ప్రసంగించారు. శ్రీ రావు ఈ పదవికి ప్రమోట్ కాబడిన సందర్భంలో ఈ విందు జరిగింది.

కళాశాల విద్యాబోధకవర్గ అధ్యక్షులు శ్రీ ఎం.ఎస్. వాఘారీ స్వాగతమిస్తూ శ్రీరావు ఉన్నతపదవిని స్వీకరిస్తున్నందుకు అభినందనలు తెలిపారు. కళాశాల చరిత్రను క్లుప్తంగా చెప్పారు. నూతనైన వసతులు కల్పించనందున ఎక్కువమంది ఈ కోర్సులలో చేరలేకపోతున్నారని తెలిపారు. ఇతర ప్రాంతాలలోకూడా ఇట్టికోర్సులు నిర్వహిస్తే ఇంతదూరం రావాల్సిన అవసరం వుండదన్నారు. ఈ కళాశాల వైద్యవృత్తిదారులకు చాలా ప్రయోజనకరంగా వుంటోందన్నారు. నాలుగు నెలల క్రితం అతిమూత్రవ్యాధి చికిత్సా విభాగం ప్రారంభించబడిందని, రోజుకు 140 మంది చికిత్స పొందుతున్నారని చెప్పారు. వైద్య వృత్తిప్రమాణాలను పెంపొందించుకోవడానికి కృషిజరుగుతోందని, అయితే యువవైద్యులు సమ్మెలనంటివాటికి పూనుకోవడం ఇందుకు దోహదమివ్వదని సూచించారు.

శ్రీ కె. ఎస్. రావు మాట్లాడుతూ వృత్తి నమూణాలను పెంపొందించడానికి ఇట్టి కోర్సులు చాలా అవసరమన్నారు. టెలివిజన్, రేడియో, ఉపన్యాసాలు, గోష్ఠి మున్నగువాటిని వైద్యులు ఉపయోగించుకోవాలని కోరారు. వైద్యవిద్య అభివృద్ధికి చతుర్థ ప్రణాళికలో రు 6 కోట్లు ప్రత్యేకంచబడిందని వెల్లడించారు. రాష్ట్రప్రభుత్వాలు ఇచ్చిరుసు ఈ అవకాశాలను వినియోగించుకోవాలన్నారు. ఉత్తరాదినకూడా ఇట్టి కళాశాలలు కలవన్నారు. కళాశాల ఇతర రాష్ట్రాలనుంచి వచ్చిన వారికి కూడా సౌకర్యంగా వుండాలంటే వ్యవస్థ అస్పృశ్యత, వరికరాలు, నర్సింగ్‌హోం మున్నగునవి అవసరమన్నారు.

శ్రీ ఆర్. కె. భండారి సందర్భంలోవారు

# విత్తనాల కేంద్రం

న్యూఢిల్లీ, జనవరి 17: దేశంలో కుంటి వృత్తిసన్నద్ధమైన విత్తనాల కేంద్రములను అభివృద్ధిపరచడంతో నిరోధించుకూడా పనిచేస్తానని లవకాశమివ్వగలదని నిపుణులు. కేంద్ర వ్యవసాయశాఖ ఆలోచిస్తున్నది. విత్తనాలు ఉత్పత్తిచేసే పెద్ద పరిశ్రమలు అభివృద్ధి చెందుకు వీలుగా ప్రోత్సాహకాలు కల్పించ మని కేంద్రప్రభుత్వం ఆలోచిస్తోంది. ఇలాంటి కలుకు గత సంవత్సరం చెయ్యాలనికూడా ప్రయత్నం జరుగుతున్నదట.

# భారత్ సాధన సంపత్తి అపారం

## అకుంఠితదీక్ష కావాలని అశోక్ మెహతా

వారణాసి, జనవరి 16: పథక నిర్మాణం సరిగావుండి, సత్ఫలాలను దీక్షాసక్తులతో అమలు పరచడమే దేశ భాగ్యాభ్యుదయాలకు ముఖ్యావసరమని ప్రణాళికాసంఘం ఉపాధ్యక్షుడు శ్రీ అశోక్‌మెహతా నేడిక్కడ పేర్కొన్నారు.

"అభివృద్ధి కృషికి అవరోధాలు" అన్న విషయంపై ఏర్పాటయిన సదస్సులో ఆయన మాట్లాడుతూ, భారతదేశంలో సాధనసంపత్తి కేమీ లోటులేదని, సక్రమ వినియోగం, దృఢ సంకల్పం అవసరమై వున్నదని అన్నారు.

చతుర్థ ప్రణాళికలో వ్యవసాయానికి సంబంధించిన పరిశ్రమల ఆర్థిక వ్యవస్థను నుపటిస్థం చెయ్యగలమన్నారు. ఇంతపరకు ప్రణాళికా నిర్మాణం సవ్యంగానే వున్నదన్నారు.

# బ్రిటిష్ నేత్ర వైద్యుని ఆసియా పర్యటన

లండన్, జనవరి 17: కుష్ఠువ్యాధివల్ల దృష్టి కోల్పోయినవారికి కంటిమార్పు తిరిగి ప్రాప్తింపచేసేందుకై మలేసియా, హాంగ్‌కాంగ్ దేశాలలో ఐదువారాలపాటు 25 వేల మైళ్ల దూరం పర్యటించేనిమిత్తం బ్రిటిష్ వైద్యులొకరు ఈ మాసాంతంలో బయలుదేరుతున్నారు.

కనుచీకట్లు పై పొరను ఆలకడం ద్వారా ఆయన శస్త్రచికిత్స చేశారు.

ఎటువంటి పరిస్థితులలో శస్త్రచికిత్సద్వారా ఆయన ఈ కార్యక్రమంలో పాల్గొనగలరు అనేది ఈ శస్త్రచికిత్సా పద్ధతిని గమనించవలసిందిగా స్థానిక వైద్యులను అభ్యర్థిస్తారు.

# మలేసియా పట్లజకార్తా ప్రభుత్వద్వంద్వవిధానం

## శాంతిప్రతిపాదనలు వల్లిస్తూనే సైనికచర్యలు కొనసాగిస్తున్న పరిస్థితి

లండన్, జనవరి 17: "మలేసియా సమస్య" శాంతియుత పరిష్కారాన్వేషణకై బ్రిటన్, మలేసియాలతో చర్చలకు తమదేశం సంసిద్ధమేనని గత శుక్రవారంనాడు ప్రకటించిన ఇండోనేషియా విదేశాంగమంత్రి సుబాంద్రియో, మలేసియా ప్రాంతంలోకి తమ బలగాలను అక్రమంగా ప్రవేశపెట్టి యుద్ధాలు ఏమాత్రం సడలంలేనిదూడా అన్నట్టు తెలుస్తున్నది.

సారవాక్, సాబా సరిహద్దులలో తమ బలాల కేంద్రీకరణ విషయం ఒప్పుకుంటూ, ఈప్రాంతంలో యుద్ధమే చెలరేగితే, భారత్‌తో సహా విదేశాల సహాయాన్ని అర్థించడానికి తాము సంసిద్ధంగా ఉన్నట్టు సుబాంద్రియో అన్నారు.

మలేసియాను తిరిగి ఐక్యరాజ్యసమితికి నివేదించవచ్చునే అభిప్రాయాన్ని అర్థకుడు సుర్యో వ్యక్తపరిచిన వెనువెంటనే సుబాంద్రియో ఈ "శాంతి ప్రతిపాదన"లను ప్రకటించారు.

సారవాక్, సాబాలను 1963లో సందర్శించినసమితి ప్రతినిధివర్గ విజ్ఞప్తులాలను డాక్టర్ వాకర్నో తృణీకరించిన విషయం పాఠకులకు విదితమే. ఒకవైపున సరిహద్దులో సేనల కేంద్రీకరణ, మరోవైపున శాంతి ప్రతిపాదకులు అనే రెండంటి సమన్వయం కుదరదు. ఐక్యరాజ్యసమితి ఈవివాదాస్పద ప్రాంతాలలో ప్రజాభిప్రాయసేకరణకు కొన్నపక్షంలో ఇండోనేషియా గెరిల్లాలు ఇటీవల జరిపినదాడుల ఫలితంగా ఆ ప్రాంతాల ప్రజలు పూర్వంకన్నా అధికంగా మలేసియాలో ఉండడానికే నమ్మతి ప్రకటిస్తారు.

బోర్నియో ప్రాంతంలో బియ్యం, తదితర ధాన్యాన్నిటిని అధికభాగం సైన్యాలకు సరఫరా చేయడంలో ఆహార కొరత విషమంగా పరిణమించిందని కూచింగ్‌నుండివచ్చిన శరణార్థులు పేర్కొంటున్నారు.

న్యాయంలో తతెత్తిన రాజకీయ చిక్కులు, మలేసియాకు బ్రిటన్ నమోయం గురించి నందునే ఇండోనేషియా చర్యల ఉధృతం తగ్గినట్టు స్పష్టపడుతున్నది.

# శ్రీకృష్ణదేవరాయ గాలిగోపురం

## ఆలపాటి వెంకటామయ్యచే పునరుద్ధరణకు అంకురార్పణ

హైదరాబాద్, జనవరి 16: శ్రీశైలములో శ్రీకృష్ణదేవరాయగోపురం పునరుద్ధరణకు దేవాదాయశాఖమంత్రి శ్రీ ఆలపాటి

# రాష్ట్ర బడ్జెట్ ప్రతిపాదన

## ఫిబ్రవరి 24-న: శాసనసభలో

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)
హైదరాబాదు, జనవరి 18:

1965-66 సంవత్సరం బడ్జెట్ ప్రతిపాదనలను ఫిబ్రవరి 24-న వేదీ ఉదయం 11 గంటలకు శాసనసభలో రాష్ట్ర ఆర్థిక మంత్రి డా॥ ఎం. చెన్నారెడ్డి ప్రవేశపెడతారు.

ఈ విషయం నిన్న సాయంత్రం ఆంధ్ర పత్రిక ప్రతినిధికి తెలుపుతూ, బడ్జెట్ సమావేశాలను రెండు దశలుగా జరపాలని సంకల్పించడం జరిగిందనీ, అయితే అమలాపురం, దోనే ఉప ఎన్నికల దృష్ట్యా ఆ ప్రతిపాదనను అమలు జరపడం సాధ్యపడలేదనీ ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి వివరించారు. అందుచేత శాసనసభ బడ్జెట్ సమావేశాలు ఫిబ్రవరి 24 వ ప్రారంభమై మార్చి మాసాంతం వరకు కొనసాగుతాయని ఆయన వివరించారు.

అమలాపురం, దోనే ఉప ఎన్నికలలో 2 స్థానాలకు కాంగ్రెసే గెలుచుకోగలదని ధృఢంగా విశ్వాసిస్తున్నట్టు ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

## అధికోత్పత్తి సాధన

### కృషి విసలం

### రెండు రాష్ట్రాలలో ఆర్థిక సర్వేపై నివేదిక

ఆగ్రా, జనవరి 17:

వ్యవసాయోత్పత్తి పెంపు దలకుప్రోత్సహించే నిమిత్తం గైకొన్న చర్యలు ఫలప్రదం కాలేదని బిహ్‌పురి ఆర్థిక, సామాజికశాస్త్ర కళాశాల నిర్వహించిన సర్వేవల్ల తేలింది.

వ్యవసాయోత్పత్తుల ధరలు ఇటీవలి సంవత్సరాలలో లాభదాయకంగానే ఉన్నప్పటికి ఉత్పత్తి పెంపుదలలో వ్యవసాయదారులు విఫలమైనట్టు ఉత్తరప్రదేశ్, మహారాష్ట్రా ప్రాంతాలలో జరిపిన ఈ సర్వేవల్ల రూఢిపడినవి.

కొత్తవర్తులను అనుసరించడానికి వైముఖ్యతయంచేత రైతులు వెనుకంజవేస్తున్నట్టు వ్యక్తమైనదని నివేదిక పేర్కొంటున్నది.

చౌరవతో రైతుల సహకారం పద్ధతులను అనుసరించడానికి ప్రోత్సాహపరిచే నిమిత్తం ఈ పేదిక వివిధస్థాయిలో గైకొనవలసిన చర్యలను సిఫార్సుచేసింది.

ప్రధానమైన నిర్ణయాలు గైకొనడానికి అత్యంతవైపుణ్యంకాని, ధనవ్యయంకాని అవసరంలేదనీ, సకాలంలో సవ్యమైనపద్ధతిని అనుసరించడం ప్రధానమనీ నివేదిక పేర్కొంటున్నది.

అంతర్జాతీయ పౌరసత్వసంస్థతాలూకు విద్యాసంఘంవారు "అంతర్జాతీయ సహకార ఉత్సవం" జరుపుతున్నారు. ఆ సందర్భంలో బ్రిటిష్ పాఠశాలల విద్యార్థులు 3000 మంది అంతర్జాతీయ సమితి జనరల్ కార్యదర్శికి, 1 15 సభ్యరాజ్యాలకు ప్రత్యేకంగా కెక్‌ముక్కలు పంపుతున్నారు. అందుకు తయారుచేసిన 170 పౌండు కేకును ముక్కలుగాకోసి, పొట్లాలుగా కడుతున్న అయిదుగురు బ్రిటిష్ విద్యార్థినులను ఈ ఫొటోలో చూడవచ్చు.

# చతుర్థ ప్రణాళికలో విద్యుచ్ఛక్తికి 200 కోట్లు

## ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి వెల్లడి: పరిశ్రమల అభివృద్ధికి ప్రభుత్వకృషి

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)
హైదరాబాద్, జనవరి 18:

చతుర్థ ప్రణాళికాకాలంలో కేవలం విద్యుచ్ఛక్తి ఉత్పాదనా కార్యక్రమాలకే 200 కోట్ల రూపాయలు కేటాయించాలని సంకల్పించడం జరిగిందని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నిన్న వెల్లడించారు.

రాష్ట్రంలో విద్యుచ్ఛక్తి ఉత్పాదనా పాటవాన్ని పెంపొందించడంద్వారా సత్వర పారిశ్రామికాభివృద్ధికై ప్రభుత్వం సర్వవిధాలా కృషి చేస్తున్నదని ముఖ్యమంత్రి వివరించారు.

మందరం ఇండస్ట్రీస్‌వారి టైర్ రీట్రెడింగ్ కర్మాగారానికి సికిందరాబాద్‌లో నిన్న సాయంత్రం రాష్ట్రముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రారంభోత్సవం జరిపారు.

మద్రాస్ అసెంబ్లీలో శాసనసభ్యుడుగా ఉన్నకాలంనుండి టి. వి. యస్, కుటుంబంలో తమకుగల పరిచయాన్ని ప్రసంగారంభంలో ముఖ్యమంత్రి వివరించారు. టి. వి. యస్. సంస్థల నిర్వహణ సామర్థ్యం ఇతరులు అనుసరించతగినదని ఆయన అన్నారు. అధిక సంఖ్యలో శకటాలుకల ఆంధ్రప్రదేశ్ రోడ్డు రవాణా కార్పొరేషన్ టి. వి. యస్ సంస్థ నుండి నేర్చుకొనదగినదెంతో ఉన్నదనీ, ఆర్. టి. సి కొత్త అధ్యక్షుడు శ్రీ వి. బి. రాజు మధుర్లో టి. వి. యస్ పరిశ్రమల కేంద్ర కార్యాలయాన్ని సందర్శించాలని ముఖ్యమంత్రి సూచించారు.

టి. వి. యస. సంస్థవారు ఆంధ్రప్రదేశ్‌కు తమ కార్యకలాపాలను విస్తరించడం హర్షదాయకమనీ, ప్రస్తుత టైర్ రీట్రెడింగ్ కర్మాగారం, ఆ సంస్థవారు మరి పెక్కువరి శ్రమలు స్థాపించడానికి నాంది కాగలదని ముఖ్యమంత్రి అన్నారు. కర్మాగారం నెలకొల్పి స్థలాన్ని టి. వి. యస్. సంస్థకు లభింపచేయడానికి తానుకొంత "పైరవీ" చేయవలసి వచ్చిందని ఆయన చమత్కారంగా అన్నారు. ప్రస్తుత కర్మాగారం రాష్ట్ర అవసరాలను తీర్చగలిగేది కావడం సంతోషకరమనీ, పేర్కొంటూ, విజయవాడలో మరో కర్మాగారం నెలకొల్ప సంకల్పించినట్టు ప్రకటించిన టి. వి. యస్. సంస్థ అధ్యక్షుడు శ్రీ టి. యస్. రాజన్‌ను అభినందిస్తూ, హైదరాబాద్ కర్మాగారంకంటె, విజయవాడలోని కర్మాగారానికి పని ఎక్కువగా ఉండగలదని ముఖ్యమంత్రి అన్నారు.

టి.వి.యస్. సంస్థవారు రాష్ట్రంలో మరి పెక్కుపరిశ్రమలనునెలకొల్పగలరనేతమ శాభావాన్ని వ్యక్తంచేస్తూ, ఈ విషయంలో పూర్తిగా సహకారం లభించగలదని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. శ్రీరాజన్ తేను ఉద్దేశించి మాట్లాడుతూ "మీరు ఇంకా పరిశ్రమలను స్థాపించనకొలది ఇతోధికంగా సహకారం లభించగలదు" అని ముఖ్యమంత్రి అన్నారు. హైదరాబాద్‌లో స్పీంగులు తయారుచేసే కర్మాగార స్థాపనకు టి. వి. యస్ సంస్థ నిర్ణయించుకొన్నందుకు ఆయనా తమహర్షం ప్రకటించారు.

త్వరితగతిన రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధి సాధనకై అవసరమైనకార్య లన్నిటిని రాష్ట్ర ప్రభుత్వం గైకొంటున్నదని వివరిస్తూ, దానికి ముఖ్యావసరమైనా విద్యుదుత్పాదనా పాటవం పెంపుదలను ప్రభుత్వం చేపట్టిందనీ, తృతీయ ప్రణాళికలో విద్యుచ్ఛక్తి పథకాల కేటాయింపును 64 కోట్లనుండి 94 కోట్ల రూపాయలకు హెచ్చించడం జరిగిందనీ ఆయనఅన్నారు.

శ్రీ శైలం మొదలుగాగల ప్రాజక్టులకు అదనం మూడుకోట్ల రూపాయలు కేటాయించినందుకు కేంద్రానికి కృతజ్ఞత తెలుపుతూ ఇతోధికంగా సహాయం లభించగలదని ఆయన ఆశాభావాన్ని వ్యక్తంచేసారు.

నాలుగవ ప్రణాళికా కాలంలో విద్యుదుత్పాదనా పాటవం పెంపుదలకై 200 కోట్ల రూపాయలు ఖర్చు చేయాలని సంకల్పించినట్టు ఆయన వెల్లడించారు.

ముఖ్యమంత్రికి తదితర అతిథులకు స్వాగతం చెబుతు, ఈ కర్మాగారానికి స్థలాన్ని కొనుగోలు చేయడంలో తోడ్పడిన శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రభృతులకు శ్రీ టి. యస్. రాజన్ తమ కృతజ్ఞత తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో మరి పెక్కు టైర్ రీట్రేడింగ్ ఫ్యాక్టరీల స్థాపన ఆవశ్యకమని పేర్కొంటూ ఆద్యంతం భావిలో విజయవాడలో మరో కర్మాగారాన్ని నెలకొల్పబోతున్నట్లు వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్‌లో తదితర పారిశ్రామిక సంస్థల స్థాపనకు కూడా పంకల్పించినట్టు ఆయన పేర్కొన్నారు.

శ్రీ టి. యస్. సుబ్రహ్మణ్యం వందనా సమర్పణ చేశారు.

ఆంధ్రప్రదేశ్ వాణిజ్యపారిశ్రామిక మండలుల సమాఖ్య అధ్యక్షుడు శ్రీ యస్. రామారావ్, విద్యుచ్ఛక్తి బోర్డు అధ్యక్షుడు శ్రీ కె. వి. నరసింగరావు, రోడ్డు రవాణా కార్పొరేషన్ అధ్యక్షుడు శ్రీ వి. బి. రాజు మరి పెక్కుమంది స్థానికప్రముఖులు ఈ ప్రారంభోత్సవానికి హాజరైనారు.

## గాంధీ జయంతి

### ప్రపంచ శాంతిదినంగా పరిగణన

అలహాబాద్, జనవరి 16: మహాత్మాగాంధీ జయంతి దినాన్ని జనవరి 30 భారతదేశంలోను విదేశాలలోనుగూడా అంతర్జాతీయ శాంతి దినంగా పరిగణించటం జరుగుతుందని సర్వోదయ కార్యకర్త శ్రీ సతీష్‌కుమార్ తెలియజేశారు.

## గాంధీజీ దక్షిణాఫ్రికా గృహం: రాజ్‌ఘాట్ వద్ద నమూనా

బొంబాయి, జన 17: మహాత్మాగాంధీ ఒక దశాబ్దంపైగా నివసించిన దక్షిణాఫ్రికాగృహం నమూనాలో న్యూఢిల్లీలోని రాజ్‌ఘాట్‌వద్ద ఒక చిన్నినిమాదిరి గృహాన్ని గాంధీ స్మారక సంఘం త్వరలో నిర్మిస్తుంది ఈ మాదిరి గృహాన్ని ప్రొవిక్స్ పెటెల్మెంట్ ట్రస్టువారు ఆఫ్రికానుంచి బొంబాయికి ఓడలో పంపించారు.

మహాత్మాగాంధీ నిర్దేశించిన ప్రకారం, ఈ గృహాన్ని 1903 లో నిర్మించి ఉన్నారు.

# పాకిస్తాన్ రాజ్యాంగంపై తగాదా: ఆయూబ్ హెచ్చరిక

## —ప్రతిపక్షాలపై విమర్శ

ఢాక్కా, జనవరి 17: పాకిస్తాన్‌లో ప్రజాస్వామ్యం పునరుద్ధరణకు ప్రతిపక్షాలు ఉద్యమాన్ని తీవ్రతరం చేయనున్నట్లు వార్తలు వస్తూవున్న సందర్భంలో నేడు అధ్యక్షుడు శ్రీ ఆయూబ్‌ఖాన్ పాకిస్తాన్ రాజ్యాంగానికి సంబంధించిన తగాదాల సన్నంటిని ఇక ఆపివేయడం మంచిదని ఒక హెచ్చరిక చేశారు.

ఢాక్కాలో శ్రీ ఆయూబ్‌ఖాన్‌కు పౌరసన్మానం జరిగింది. ఆ సందర్భంలో మాట్లాడుతు ఆయన ఇంకా ఇట్లాన్నారు: నేను తిరిగి ఎన్నిక అయినానంటే, నేను ఇచ్చిన రాజ్యాంగాన్ని ప్రజలు ఆమోదించారని అర్థం అందువల్ల దీనిపై ఇక ఎటువంటి తగాదా పనికిరాదు. బుద్ధికలిగి మనం బ్రతకాలంటే ఇదే మార్గం.

"అధ్యక్షపదవికి జరిగిన ఎన్నికలు నాకేగాక, దేశానికికూడా మంచి గుణపాఠాన్ని చేర్చాయి:

"ఎన్నికల సమయంలో నన్ను ఎవరు ఎట్లా విమర్శించినా ఓరుకున్నాను. తల పొడుచేసుకోలేదు.

"ఇప్పుడు ఈ రాజ్యాంగంవుంది. దీన్ని ప్రజలు బలపరచాలి.

"ఈ రాజ్యాంగాన్ని పాడుచేద్దామన్న ఆలోచన ప్రతిపక్షాలకు వుండకూడదు.

"ప్రతిపక్షాలు నాతో అభిప్రాయ భేదాలు కలిగి వ్యవహరించవచ్చు. కాని చేసంటేనిరోధం పెట్టుకు పనిచేయరాదు."

## ఫ్రీమన్ నియామకంపట్ల 'న్యూస్టేట్స్‌మన్' హర్షం

లండన్, జనవరి 17: భారతస్వాతంత్ర్యోద్యమంతో "న్యూ స్టేట్స్‌మన్" సన్నిహిత సంబంధాన్ని పేర్కొంటూ "ఆ పత్రిక సంపాదకుడైన జాన్ ఫ్రీమన్‌ను ఢిల్లీలో బ్రిటిష్ హైకమీషనర్‌గా నియమించడం అత్యంత సముచిత చర్య" అని ప్రస్తుతం ఆ పత్రిక సంపాదకుడు అయిన పాల్‌జాన్సన్ వ్యాఖ్యానించారు.

# ఆహారసంస్థ శాఖలు: రాష్ట్రాలలో ఏర్పాటు

## —సుబ్రహ్మణ్యం సూచన

జయపూర్, జనవరి 17: కేంద్ర ఆహారమంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం రాష్ట్రాలు కోరేటట్లయితే ఆహారసంస్థ శాఖలను రాష్ట్రాలలో పెట్టటమవుతుందని నేడిక్కడ చెప్పారు.

ఈ విషయమై త్వరలోనే తామా రాష్ట్ర ప్రభుత్వాలకు వ్రాయబోతున్నామన్నారు.

ఈ సమీపంలోని జాబ్నేర్‌లో వ్యవసాయ కాలేజి వార్షికోత్సవంలో పాల్గొనవచ్చిన శ్రీ సుబ్రహ్మణ్యం, ఈ యేడు 20 లక్షలటన్నుల గోధుమ, పదిలక్షల టన్నుల బియ్యం నిలవ చేయదలచినట్లు కూడా చెప్పారు.

ఆ ఉత్సవ సభలో ఉన్యసిస్తూ శ్రీ సుబ్రహ్మణ్యం మనకు కావలసిన ఆహారాన్ని మనమే పండించుకోవటం చాలా అవసరమనీ, ఇందుకు విజ్ఞాన, సాంకేతిక శాస్త్రాలను వినియోగించుకోవాలనీ అన్నారు. శ్రద్ధ పెట్టి కృషిచేస్తే ఈ సమస్యను మనం పరిష్కరించుకోగలమన్నారు.

## బందరునుండి బియ్యం ఎగుమతి

### గత మాసంలో 19 వేల టన్నులకు పైగా

మచిలీపట్నం, జనవరి 18: గత మాసం ఇక్కడినుండి కేరళ, మైసూరు, మద్రాసు రాష్ట్రాలకు 17112 టన్నులు కొత్త (అక్కుళ్ళు) బియ్యం, అనంతపురం, కడప, నెల్లూరు జిల్లాలకు 2000 టన్నులబియ్యం ఎగుమతి చేయబడినవి.

పై చోట్లకు యీ నెలలో 35 వేల టన్నుల బియ్యం ఎగుమతి చేయడమవుతుందని జిల్లా సన్నయిల అధికారి చెప్పారు.

# చమురు, ఇంధనవాయువు ఉత్పత్తి పెంపుదల పథకాలు

## కేంద్రప్రభుత్వంతో చర్చలు జరపనున్నట్టు సోవియట్ మంత్రి ప్రకటన

కలకత్తా, జనవరి 17:

భారతదేశంలో భూగర్భ సహజసంపదకై అన్వేషణా కలాపాల విస్తరణ, చమురుశుద్ధి కర్మాగారాల పాటవం పెంపుదలకు సంబంధించిన సమస్యల పరిశీలనకు తాము సంసిద్ధంగా ఉన్నట్టు సోవియట్ ప్రభుత్వ భూగర్భపరిశోధనలశాఖ మంత్రి శ్రీ ఎ. వి. సిడోరెంకో నిన్న ఇక్కడ ప్రకటించారు.

భూగర్భశాస్త్ర నిపుణులైన పలువురు సోవియట్ శాస్త్రవేత్తలతో సహా వచ్చిన శ్రీ సిడోరెంకో, తాము ఈదేశంలోఉన్న కాలంలోనే పెట్రోలియం, రసాయనికపరిశ్రమల శాఖ కేంద్రమంత్రి శ్రీ హుమాయూన్ కబీర్‌తో చర్చలుజరపనున్నట్టు పేర్కొన్నారు.

విస్తరణ కార్యక్రమాల సమస్యలే ప్రస్తుతంలేనీ, అయితే చమురు, సహజ ఇంధన వాయువు ఉత్పత్తిని పెంపొందించడమన్నదే తక్షణ సమస్య అనీ ఆయన వివరించారు.

చమురు, ఇంధనవాయువు సహజసంపద భారతదేశంలో అపారంగా ఉన్నదనీ, కొంత ఇప్పటికే కనుగొనడం జరిగిందనీ, మరికొన్ని గనులుకూడా కనుగొనవచ్చుననీ ఆయన అన్నారు. భారతదేశంలో 300 కోట్ల ఘనపు మీటర్ల మేరకు సహజ ఇంధనవాయు గనులున్నట్లుగా సోవియట్ నిపుణులు అంచనావేసారని ఆయన అన్నారు.

కచ్‌సింధుశాఖ, కోరమాండల్‌తీరంలో చమురు; గంగానది నదీప్రాంతప్రదేశంలో చమురు, సహజ ఇంధనవాయువు నిల్వలు సమృద్ధిగా ఉండగలవనే అంచనాలున్నట్టు ఆయన పేర్కొన్నారు.

ప్రస్తుత ఉత్పాదన సరళిలో మునూడు 40 నుండి 44 సంవత్సరాలకాలంలో భారతదేశంలోని చమురు ఇంధనవాయువు సంపదనంతటి పోగలదని ఆయన అంచనా చేసారు.

## కాశ్మీర్‌లో సుస్థిరత

### షేక్ అబ్దుల్లా ఆశయమట

లండన్, జనవరి 17: షేక్ అబ్దుల్లాకు కాశ్మీర్ ప్రజాబాహుళ్యంలో గొప్పపేరు వుంది. కాని ఆయన అభిమానులే ఆయన అభిప్రాయాలలో ఏకీభవించడంలేదని కాశ్మీర్‌లో సర్యటించి వచ్చిన "ఏకానమిస్ట్" పత్రికనిలేఖరి ఒక వార్త పంపాడు.

కాశ్మీర్ స్వాతంత్ర్యాన్ని ఆశయంకోరడం లేదని, కాశ్మీర్ ప్రజలు సుస్థిరతతో అభ్యుదయ పథంలో పురోగమించే ఏ రాజీమార్గమైన ఆయనను ఇష్టమేనని, అనగా భారత్, పాకిస్తాన్, కాశ్మీర్‌ప్రజలు అంగీకరించి ఏ పరిష్కారమార్గమైన ఆయనకు ఇష్టమేనని విలేఖరి పేర్కొన్నారు.

భారత్—పాకిస్తాన్‌లకు వైమానికాయాలలో పున్నత సభ్యత యిప్పుడు లేదని, న్యూఢిల్లీలో మరి దురహంకారుల ప్రాబల్యం హెచ్చుగా వున్నదని షేక్ అబ్దుల్లా అభిప్రాయ పడుతున్నట్లు "ఏకానమిస్ట్" పేర్కొన్నది.

## న్యూఢిల్లీలో ప్రముఖ అమెరికన్ రైతులు

న్యూఢిల్లీ, జనవరి 17: ఆర్గురు ప్రముఖ అమెరికన్ రైతులు, భార్యలతోసహా యిక్కడికి వచ్చారు. భారత కృషిక సమాజము, అమెరికన్ రైతులు ప్రసంత వ్యవహారాల సంస్థలు సమష్టిగా ఏర్పాటుచేసిన పరిబూ కార్యక్రమం క్రింద వీరు భారతదేశంలో ఆరువారాలు సర్యటిస్తారు.

# దలాత్‌లో ప్రదర్శనలు

## కాల్పులలో నల్గురు విద్యార్థుల మరణం

సైగాన్, జనవరి 17: దలాత్‌లో నిన్న ప్రభుత్వ వ్యతిరేక ప్రదర్శనలు జరిగాయి. వారిపై పోలీసులు కాల్పులు సాగించారు. ఈ కాల్పులకు ఫలితంగా నల్గురు విద్యార్థులు మరణించారు. అనేకమంది క్షతగాత్రులైనారు.

ఈ సందర్భంలో విద్యార్థులకు, పోలీసులకు సంఘర్షణకూడా జరిగింది. మధ్యాహ్నం మొదలు రాత్రి ప్రొద్దుపోయేవరకు ఈ ప్రదర్శనలు సాగుతూనే వున్నాయి. ప్రొద్దుకూకుతున్నకొద్దీ ప్రదర్శనలలో దౌర్జన్యం అధికమైంది.

ఇది ఇట్లా వుండగా సైగాన్‌లో బౌద్ధులైన సైనికులు, ఏబ్‌కాంగ్ గెరిల్లాలమీద టాంకులను, విమానాలను ఉపయోగించవద్దని బహిరంగానవ్యాసాలు వేశారు.

## సన్నని, నాజూకైన సుందరాంగి

ఈ సుందరి శరీర సౌష్టవము ఎంత నాజూకుగా నున్నది! అవును. ఈమె స్వల్ప బరువుతో సన్నముగా, నాజూకుగా నుండుటచే ఏ చీరనైనా, రవికనైనా ధరించినా అపురూప సౌందర్యంతో ముగ్ధ మనోహరిపలె విలసిల్లుచుండును. ఇట్టి రూపమును, శరీర సౌష్టవమును పొందుటకు ఏ స్త్రీ వాంఛించదు? అయితే, ఎంతమంది స్త్రీలు ఇట్టి రూపమును పొందుటకు ప్రయత్నిస్తారు?

నిజంగా మీరు కోరుదురు. కాని అట్టి శరీర సౌష్టవమును పొందగలరా? సైన్స్ అట్లు పొందగలరని చెప్పుచున్నది. ఎందువలననగా మీరు తిను ఆహారములో మీరు తీసుకొను క్యాలరీలను బట్టి మీ శరీర సౌష్టవము వుంటుందని సైన్స్‌వల్ల కనుగొనబడింది. కాబట్టి, మీరు క్యాలరీలను తక్కువగా తీసుకొని మీ శరీర సౌష్టవమును పెంపొందించుకొనవలయును.

మీరు ఎన్ని ఎక్కువ క్యాలరీలు తీసుకొంటే—అంత లావుగాను మీరు వుంటారు! అయితే క్యాలరీలను తక్కువగా తీసుకోవడం ఎల్లాగ?

దానికికూడ సైన్స్‌వల్ల మార్గము తెలిసింది. అత్యావశ్యకమైన అన్ని విటమినులు, ఖనిజ పదార్థములు, ప్రోటీనులు, క్రొవ్వు పదార్థములు, కార్బొహైడ్రేట్‌లను పొగొట్టుకొని ఇంక నిరాహారముతో మీరు మండనవసరములేదు. మీరు చేసేదంతా—క్యాలరీలను మాత్రము—లిమికాల్‌తో తగ్గించుకొనుటయే! లిమికాల్ తీసుకొనుట సన్నని, నాజూకైన రూపమునకు, సురక్షితమగు, ఆనందకరమైన, ఆరోగ్యకరమగు మార్గము!

లిమికాల్ తక్కువ క్యాలరీలతో (200 గ్రాములకు 900 క్యాలరీలు మాత్రమే) పోషకత్వమునకు సంపూర్ణ నిర్ణీత ఆహారము. అది మీ ఆకలిని పూర్తిగా తీర్చి అత్యావశ్యకమైన అన్ని పోషకత్వ పదార్థములను సరియైన పాళ్లలో నిచ్చు ఒక శాకాహారము. ప్రతిసారి లిమికాల్ తీసుకొనినప్పుడల్లా (4 టేబుల్ స్పూన్‌ల పొడర్ లేక 6 బిస్కట్లు) ఒక సంపూర్ణ ఆహారము మరియు తక్కువ క్యాలరీలతో నియమిత భోజనమునకు సమానము.

మీరు అదనపు పొండ్ల బరువుతో నున్నారనే బెంగవుంటె, లిమికాల్—మాత్రమే భోజనముగా తీసుకోండి. మీ బరువు త్వరగా తగ్గుటకు—వారమునకు 3 నుంచి




4 పౌన్ల వరకు, అది సహాయపడును. మీరు సన్నముగా, నాజూకుగా వుంటే, లిమికాల్‌ను అధమ పక్షము రోజుకి ఒక పారి నియమిత భోజనమునకు బదులుగా తీసుకొనె అల్లాగే వుండండి. లిమికాల్ మీ క్యాలరీలను తగ్గించుకొనుటకు సైంటిఫిక్ పద్ధతి....మీ బరువును పరిశీలించుకోండి....మీరు కోరిన 'సుందరాంగి'వలె మీరు వుండునట్లు చూసుకోండి.

లిమికాల్ పొడర్ ఆకలిని పుట్టించే మూడు రుచులలో దొరుకును. చాకొలెట్, అరటిపండు, నారింజ. రెండు సైజులలో దొరుకును. 225 గ్రా. మరియు 1.6 కి.గ్రా. డబ్బాలు. లిమికాల్ బిస్కట్లు 27 బిస్కట్లు (900 క్యాలరీలు) ఒక డబ్బాలో దొరుకును.

లిమికాల్‌తో సన్నముగా నాజూకుగా సుందరాంగి! పోషకత్వమునకు సంపూర్ణ ఆహారము.

సారాభాయి కెమికల్స్,
పి. ఒ. బాక్స్ 1688, బొంబాయి-1.



Shilpi SC 137 TEL

ఉచితం
మీకు
మీనాకుమారి క్యాలెండర్!

మీరు ఆసక్తిగా అడ్డు పెట్టుకుందామనుకునే క్యాలెండర్—అందాల సినిమా తారా మీనాకుమారి క్యాలెండర్! మీకు ఒక టినోపాల్ ప్యాక్ కొన్నప్పుడు ఇది మీకు ఉచితం. ఇవ్వాళే తెచ్చుకోండి—స్టాక్స్ ఉన్నంతవరకే!

మీరు మీ క్యాలెండర్‌ని ఎలా పొందగలరు?
1 కొనేది ప్రత్యేక అనుమతి టినోపాల్ ప్యాక్ అని రూఢి చేసుకోండి.
2 పీల్ వగులగొట్టి లోపలున్న బోకెన్‌ను బయటకు తీయండి
3 బోకెన్‌లో బొమ్మభాగం చించకుండ, అడ్డుపెట్టుకోండి.
4 మిగిలినభాగం మీడిలర్‌కు యివ్వండి—బహుమానంగా, ఉచితంగా. క్యాలెండర్ వస్తుంది!




వృథాగా మరోసారి తిరగబ్బర్లేకుండా ఈ పని షాపులోనే చెయ్యండి. అయితే, ఇది గుర్తు పెట్టుకోండి— మీ బోకెన్‌ను ఉచితమైన క్యాలెండర్ కోసం, మీకు టినోపాల్ అనుమతి ప్యాక్ అమ్మిన షాపులో తీండ్ వద్దనే మార్చుకోగలరు.

సుహృద్ గైయిగి లిమిటెడ్,
పి.ఒ. బాక్స్ 965 బొంబాయి-1. బి.ఆర్.

ఈ బహుమతి మద్రాసునిలో, మధురైలో మాత్రమే—స్టాకు లభించునంతవరకు లభించును

Printed and published for Nageswara Rao Estates (Private) Ltd. by S. Rrdha krishna at The Andhra Patrika Press, 6&7 Thambu Chetty Street, Madras-1. Editor: S. Sambhu Prasad, Phone: Madras. 29766, 29767&21747; Hyderabad: 4270,